




# విజయభాను








విశాఖపట్నం, బుధవారం 16-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 237 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### సాగునీటి ప్రాజెక్టులతో
## వ్యవసాయాభివృద్ధి

**సీఎం. చంద్రబాబు నాయుడు**



పాతపట్నం: సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. మంగళవారం సారవకోట మండలం బురుజువాడ గ్రామంలోని రంగసాగరం చెరువు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నీరు-ప్రగతిలో భాగంగా చెరువు అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఒక టీఎంసీ తరువాయి 2లో

## కలియుగ ఆర్థర్ కాటన్ సీఎం చంద్రబాబు



**ఎంపీ రామ్మోహన్ నాయుడు**

సీఎం చంద్రబాబు కలియుగ ఆర్థర్ కాటన్ అని ఎంపీ రామ్మోహన్ నాయుడును కీర్తించారు. నీరు-ప్రగతి పేరుతో శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ్మోహన్ నాయుడుతో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడూతూ.. చంద్రబాబు చేస్తున్న అభివ ృద్ధిని చూసి ఢిల్లీ పెద్దలకు వణుకు పుడుతోందన్నారు. ప్రధానిని ఢీ కొట్టే సత్తా చంద్రబాబుకే తరువాయి 2లో




**బలనిరూపణ చేసుకుంటాం: యాడ్యూరప్ప .. జేడీఎస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: కాంగ్రెస్**

**గవర్నరు కోర్టులో సీఎం సీటు**

కర్ణాటక పొలిటికల్ గేమ్ రసవత్తరంగా మారింది. ఉదయం నుంచి ఉత్కంఠ రేపుతున్న ఈ రాజకీయం రాజ్‌భవన్‌కు మారిపోయింది. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఇటు బీజేపీ... అటు జేడీఎస్, కాంగ్రెస్‌లు పావులు కదుపుతున్నాయి. తమకే అవకాశం ఇవ్వాలంటూ గవర్నర్ వాజూ భాయ్‌ను కలిశాయి. ముందుగా కర్ణాటక బీజేపీ సీఎం అభ్యర్థి యడ్యూరప్ప, కేంద్రమంత్రి అనంత కుమార్ గవర్నర్‌ని కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు అతిపెద్ద పార్టీ అయిన తమకే అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించి... బలాన్ని నిరూపించుకునేందుకు వారం రోజుల గడువు ఇవ్వాలని అడిగినట్లు తెలుస్తోంది. గవర్నర్‌ను కలిశాక యడ్యూరప్ప ధీమాగా కనిపించారు. వందశాతం తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయితే యడ్డీ తమకు బలం లేకపోయినా... మరో 12మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.

ఇటు జేడీఎస్ నేత కుమారస్వామి, మాజీ సీఎం సిద్ధరామయ్యలు కూడా గవర్నర్‌ను కలిశారు. తమకు ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. జేడీఎస్‌కు తమ సంపూర్ణ తరువాయి 2లో


# శ్రద్ధాంజలి



జననం 15-06-1938

మరణం 06-05-2018

## కీ॥శే॥ కె. చంద్ర రావు

మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం...అనురాగానికి చిరునామా...
మీ హృదయం మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం... నడిచిన ప్రతిదారి సదాశయం...
చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం....మీరే మాకు మార్గదర్శి.... ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగునిచ్చి...
జీవనజ్యోతిగా ఆఖరి వరకు దారి చూపావు...అలసి సొలసిపోయి... విశ్రమించిన....
మీ పాదాలకు మా హృదయ నివాళులు అర్పిస్తూ....మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ....

**మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.... శోకతప్త హృదయాలతో...**

**భార్య : లక్ష్మీకాంతం**

వియ్యంకుడు - వియ్యపురాలు
**CH. వివేకానంద** (Ex-MLA TDP, Mummidivaram ) **CH. శేషకుమారి** (Annavaram Board of Director)

కూతురు - అల్లుడు
కె.నాగమణి - కె.వెంకటరావు

కొడుకులు - కోడళ్ళు
కె.వెంకటేశ్వరరావు - కె.జ్యోతి
కె.రామచంద్రరావు - కె.సుగుణ
కె.శ్రీనివాసరావు - కె.అమ్మాజి
కె.ఎస్.ఎస్.ఎస్.శర్మ - కె.శాంతి శ్రీ

మనవళ్ళు
కె.ప్రవీణ్, కె.కళ్యాణ్
కె.రాజీవ్ చాందు
కె.హర్ష, కె.కార్తిక్
కె.వెంకట్ నితిష్ శర్మ
కె.వెంకట్ అవినాష్ శర్మ

మనవరాలు సోని

**పెద్దకర్మ : తేది.17-05-2018 గురువారం మా స్వగృహమందు మల్లిఖార్జున్ నగర్‌నందు జరుపబడును. సెల్ : 9703822212**

# గ్రంధాలయ విజ్ఞాన వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



అచ్యుతాపురం: విద్యార్థులు విజ్ఞాన వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అచ్యుతాపురం శాఖా గ్రంధాలయాధికారి డి.కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన విద్యార్థినీ, విద్యార్థులకు కవితలు, ఉపన్యాసాలు పై శిక్షణ ఇచ్చారు. బిడియం వదిలి తడబడ కుండా ఉపన్యాసాలు అవలీలగా చెప్పవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకాపాలో పలువురు చేరిక



విజయనగరం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ యువజన సంఘం అధ్యక్షులు, 8వ వార్డు ఇన్‌ఛార్జి అల్లు చాణిక్య ఆధ్వర్యంలో 8వ వార్డు నుండి 45 మంది నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలోకి చేరిన వారికి కోలగట్లతో పాటు పార్టీ జిల్లా నాయకులు పిళ్ల విజయకుమార్, కౌన్సిలర్ ఎస్‌వివి రాజేష్‌లు కండువాలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలు అందరూ పార్టీ విజయానికి కృషి చేయాలనీ, జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి మనవంతు తీవ్రంగా కష్టించి పనిచేయాలని, తెలుగుదేశం పరిపాలనకు ప్రజలు రోజు రోజుకు విసిగిపోతున్నారని, చంద్రబాబు పాలనంతానికి ఎన్నోరోజులు లేనని, భవిష్యత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాడు అప్పారావు, బొద్దాన అప్పారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సంగంరెడ్డి బంగారునాయుడు, సేవాదళ్ అధ్యక్షులు బాలబ్రహ్మారెడ్డి, తాడ్డి రామకృష్ణ, నామాల సర్వేశ్వరరావు, బోడసింగి ఈశ్వరరావు, రెడ్డి గురుమూర్తి, వేముల శివప్రసాద్, చిట్టి, సువర్ణరాజు, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న / జొన్న రైతులకు మద్దతు ధర

### క్వింటాకు రూ.200 : జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్



విజయనగరం : జిల్లాలో 2017-18రబీ కాలంలో మొక్కజొన్న/ జొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వం మద్ధతుధర పథకాన్ని ప్రవేశపెట్టడమైందని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. పంటకోత అనంతరం పంట నిల్వలలో సమస్యలనున అధిగమించుటకు, రైతుకు మద్ధతు ధర లభించాలనే ఉద్దేశ్యంతో క్వింటాకు రూ.200లు చొప్పున అందజేయడం జరుగు తుందన్నారు. రైతుకు కలిగివున్న విస్తీర్ణం, వాస్తవ దిగుబడికి లోబడి ఒక్కొక్క రైతుకు క్వింటాకు రూ.200లు చొప్పున 100 క్వింటాళ్లకు మించకుండా చెల్లించుటకు వ్యవసాయ శాఖ ద్వారా మొక్కజొన్న/ జొన్న పండించే ప్రతి మండలంలోని గ్రామాల్లో రైతులు యొక్క పేర్లు నమోదు చేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పంటలను పండించే రైతు సోదరులు తమ పేర్లను, ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్ పుస్తకంతో తగిన ధృవీకరణతో గ్రామ ఎంపిఇఓ/ ఎఇఓ లేదా విఆర్ఓ/విఆర్ఎ వద్ద తమ పేర్లను ఈనెల 16వతేదీ నుంచి నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివరాలకు సంబంధిత తహశీల్దార్, వ్యవసాయాధికార్లను సంప్రదించాలన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పార్టీకి సేవలందించిన వారికి అండగా వుంటాం

### ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: దొండపర్తి, పరదేశమ్మ ఆలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ విచ్చేశారు. 15వవార్డు, 31వవార్డు, 44వవార్డుల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి సేవలందించిన వారికి ఎల్లప్పుడూ అండగా వుంటా మని, కష్ట సమయంలో ఆదుకుంటా మని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఉద్ఘా టించారు. విశాఖ దక్షి ణం, 28వవార్డు అమ్మవారి వీధికి చెందిన ఉప్పాడ రమణారెడ్డికి రూ.3 వేలు స్వంత నిధులు ఆర్థిక సాయం అందించారు. ఆందోళన చెందవద్దని, అండగా వుంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అల్లూరి సత్య నారాయణ రెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, కోటేశ్వరరెడ్డి, శంకరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం




భీమునిపట్నం : స్థానిక ఎన్.వి.కోలని ఎస్.ఓ.ఎస్ లో అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం గణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కౌన్సిలర్ వరలక్ష్మి ప్రముఖ సైకాలజిస్ట్ జెట్లీ తదతరులు పాలుగున్నారు. కుటుంబం లో మహిళా యొక్క పాత్ర,పెద్దల పట్ల గౌరవం ,ప్రేమ అంకిత భావం, ఉన్నప్పుడు అ కుటుంబం లో సంతోషం ఆరో గ్యంగా ఉండాలని కోరారు. వరలక్ష్మి మాట్లాడుతూ మహిళా చట్టం మహిళా రక్షణ కోసం 181 నెంబర్ ను ఉపయోగించాలని కోరారు. మహిళలు అందరూ పిల్లలను ఆడా మగా అనే భేదం లేకుండా చదివించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్.ఓ.ఎస్ ప్రతినిధి కె.దుర్గరాజు,వి.సత్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

## జివియంసి పరిధిలో వీధి చిరు వ్యాపారులకొరకు 11 వెండింగ్ జోన్లు ఏర్పాటు

### - కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : జివియంసి పరిధిలో వీధి చిరువ్యాపారుల కొరకు పదకొండు వెండింగ్ జోన్లు గుర్తించి ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీధి చిరు వ్యాపారస్తుల జోన్లు గా గుర్తించుటకు ప్రజలకు అభ్యంతరముగాని, సలహాలు గానీ ప్రకటన వెలువడిన వారం రోజులలో (7 రోజులు) తెలియజేయవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు. ప్రతి జోన్‌లో ఒకటి /రెండు వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.జోన్ల వారీగా వెండింగ్ జోన్స్ వివరాలు :- ఒకటవజోన్ రెండవ డివిజన్‌లో హనుమంతువాక జంక్షన్ నుండి ఆరిలోవకు వెళ్ళే రహదారిలో తోటగరువు జంక్షన్ చినగదిలి, 5వ డివిజన్‌కు చెందిన యమహా షోరూం దగ్గర మిధిలాపురి 100'-0'' వుడా కాలనీ రోడ్డు నందు మధురవాడ, 5వ డివిజన్ లోనే పాతహైవే రోడ్డు మార్జిన్ నందు సర్వేనంబర్.169/6సి మధురవాడ చంద్రం పాలెం గ్రామం నందు ప్రతిపాదించారు.రెండవజోన్ 11వ డివిజన్ సీతమ్మధార లోని యస్.ఎఫ్.యస్ స్కూలు ప్రక్కనున్న రోడ్డు మార్జిన్ నందు మూడవ జోన్ 26వ డివిజన్ జివియంసి ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా మెయిన్ రోడ్ ప్రసాద్ గార్డెన్స్, నాలుగవ జోన్ 39వ డివిజన్ మాధవధార లోని ఈస్ట్‌పార్క్ దగ్గర, ఐదవ జోన్ 61 వ డివిజన్ గాజువాక జోనల్ కార్యాలయము మరియు తహసీల్దార్ కార్యాలయానికి మధ్యలో నున్న ఖాళీ స్థలం, ఐదవ జోన్ 52వ డివిజన్ వుడా 130 ఫీట్ రోడ్డు నందుగల రోడ్డు మధ్య ఖాళీస్థలం, ఐదవజోన్ 63వ డివిజన్ సుధా హొటల్ వెనుక వైపు నున్న రోడ్డు మార్జిన్ నందు, ఆరవ జోన్ 67వ డివిజన్ వెటర్నరీ హాస్పిటల్, బాజీ జంక్షన్ సంత మార్కెట్ స్థలములో, అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ దగ్గర నెహ్రూ చౌక్ ఎదురుగా గల ఖాళీ స్థలం నందు వీధి చిరు వ్యాపారస్తుల జోన్లుగా గుర్తించారు.

## ఈనెల 19న నర్సీపట్నం మండల సర్వసభ్య సమావేశం

నర్సీపట్నం : ఈ నెల 19న నర్సీపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపిడిఒ ఎన్.జయమాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు ఎంపిపి సుకల రమణమ్మ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని వివరించారు. మండలంలోని ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

## మరుగుదొడ్ల పరిశీలన

కొయ్యూరు : మండలంలో మంగళవారం మర్రివాడ పంచాయతీ పిడతమామిడి గ్రామంలో మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ, ఎంపిడిఒ ఇమ్మానుయేల్ సందర్శించి ఆ గ్రామంలో కట్టిన మరుగుదొడ్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ ఐటిడిఎ పిఒ ఆదేశాల మేరకు వచ్చామన్నారు. ఈ గ్రామం నుండి తలుపులయ్య అనే వ్యక్తి మరుగుదొడ్లు సరిగ్గా కట్టడం లేదన్ని పిఒ దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ తనిఖీలు నిర్వహించి కాంట్రాక్టర్ నరేష్, నాగరాజులను పిలిపించి నాణ్యత పాటించాలని హెచ్చరించారు.

## భూసమస్యల పరిష్కారం

కొయ్యూరు : భూసమస్యల పరిష్కారంకై ఆయా గ్రామాల్లో భూసమస్యలు పరిష్కరించేందుకు కోర్టు నిర్వహించి పలు సమస్యలు పరిష్కరించినట్లు సబ్ కలెక్టర్ బాలాజీ తెలిపారు. గిరిజనుల భూసమస్యలు కోసం ఏజెన్సీ 11 మండలాల్లో ప్రతీ నెలా ఒక రోజు ఆయా మండలాల్లో పర్యటించి అక్కడ సమస్యలు పరిష్కరించామన్నారు. అటవీ హక్కుల చట్టం గిరిజనులకు పట్టాలు ముఖ్యమంత్రి చేతులమీదుగా ఇవ్వనున్నారన్నారు. రేషన్ కార్డు లేని వారికి మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేస్తే 30 రోజుల్లో ఇస్తామన్నారు.

# పెట్టుబడిరహిత ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అన్ని విధాలా శ్రేయస్కరం

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఎటువంటి పెట్టుబడి లేకుండా ప్రకృతి సేద్యం చేసి అధిక ఉత్పత్తులను సాధించడమే గాక మంచి ఆదాయం పొంద వచ్చునని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. మంగళవారం కలెక్టర్ పెందుర్తిలోని టిటిడిసి సమావేశ మందిరంలో పెట్టుబడి రహిత ప్రకృతి సేద్యం విషయముపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనం గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల ఎటువంటి రసాయనిక ఎరువుల వాడకం వుండదని, దీనివలన ఉత్పత్తులను వినియోగించే వారికి ఆరోగ్యపరంగా సమస్యలుం డవన్నారు. ప్రకృతి సేద్యంతో వచ్చిన ఉత్పత్తులతో నిలువ ఆధారి ఉత్పత్తులైన బిస్కట్లు, చాక్లెట్స్, ఇతర ఆహార ఉత్ప త్తులను తయారుచేసి ఆదాయం పొందవచ్చన్నారు. ఎంతోమంది రైతులు ప్రకృతి సేద్యం విధానం పాటించి అభివృద్ధి చెందుతున్నారన్నారు. చెరుకు పంటకూడా ఈ విధానంలో పండించడం వలన అధిక దిగుబడి రావడం గమనించానని, రైతులకు ఈ విధానంలో లాభాలు వివరించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ పి.శివప్రసాద్, పలువురు సిఆర్‌పిలు, పిఆర్‌పిలు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# సాగునీటి ప్రాజెక్టులతో వ్యవసాయాభివృద్ధి

నీరు నిల్వ చేసుకోవచ్చన్నారు. ఆయకట్టు ప్రాంతంలోగల పంటకాల్వలో ఖరీఫ్, రబీ సాగుచేసుకోవచ్చని చెప్పారు. అనంతరం చిన్నచిట్టాలపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సంక్షేమానికి పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న పెళ్లికానుక తదితర పథకాలు అమలుచేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అక్రమాలు జరిగినా 1100 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు. అనంతరం పలువురు గ్రామస్థులు అందించిన వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. హిరమండలం నిర్వాసిత గ్రామమైన పాడలిలో సర్వం కోల్పోయామని ప్రభుత్వం ఆదుకోవాలని ఓ మహిళ సీఎంకు వినతిపత్రం అందజేసింది. అర్హులందరికీ నష్టపరిహారం చెల్లించామని ఈ సందర్భంగా చంద్రబాబు పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నాం. వీధి దీపాలు ఎక్కడ లేవో తానే స్వయంగా అమరావతి నుంచి పరిశీలిస్తానని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, రైతులకు 24 వేల కోట్ల రూపాయల రుణ విముక్తి చేపట్టిన, దేశంలోనే ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. నిలుస్తుందని అన్నారు. 5. 50 లక్షల కుటుంబాలకు ప్రతి నెలా పింఛన్లు అందిస్తున్నామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

సారవకోట రోడ్డును త్వరలోనే జాతీయ రహదారి గా మార్చుతామని, 180.22 కోట్ల రూపాయలతో బొంతు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. జిల్లాలో 14 లక్షల ఎకరాల భూమి ఉంటే.. 9 లక్షలు ఎకరాల భూమి పంట పండించేందుకు ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో కరవు లేకుండా చేయడంతో జిల్లాలో అన్ని ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తామని. ఒక సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లాలో ప్రతి ఇంటికి కొళాయి సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ మోసం చేసిందని. బిజెపితో పొత్తు పెట్టుకున్నామని , వారు కూడా మోసం చేయడంతో, వారిని ఢీకొని బయట కొచ్చామని ఉద్వేగంగా అన్నారు. అభివృద్ధి చెందుతున్నా.. దక్షిణ భారత దేశంలో రాష్ట్రాలతో సమానంగా ఉండాలంటే.. 9, 10 సంవత్సరాలు పడుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలా ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందేమో చర్చకు రావాలని సవాల్ విసిరారు. రానున్న రోజుల్లో శ్రీకాకుళం జిల్లాను టూరిజం హబ్ గా తయారు చేస్తామని ప్రకటించారు. అనుభవం లేని వ్యక్తులు ఏదో ఇస్తామని హామీలిస్తే నమ్మొద్దు. ఏ సమస్య ఉన్నా 1100కి ఫోన్ చేస్తే ఆ సమస్య వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు చెప్పారు. కేసులు కోసం రాజీ పడి వైకాపా, బిజెపి కలిసి నాటకం ఆడుతున్నాయన్నారు. జగన్మోహనరెడ్డి ఒక్కరే ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తున్నారని బిజెపి అధ్యక్షుడు చెప్పడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రెండు పంటలకు నీరుయిచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కలియుగ ఆర్థర్ కాటన్ సీఎం చంద్రబాబు

ఉందన్నారు. సీఎం చంద్రబాబు వేసిన రోడ్లపైనే ప్రతిపక్ష నేత జగన్ పాదయాత్ర పేరుతో చేస్తున్నారంటూ.. జగన్ రోడ్లపై చేసే పాదయాత్రల కన్నా జైళ్లకు చేసే పాదయాత్రలే ఎక్కువగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. జగన్ ఫ్యాన్ స్విచ్ మోదీ, అమిత్ షా చేతుల్లో ఉందన్నారు.

# కన్నడ పొలిటికల్ గేమ్

మద్దతు ఇస్తున్నట్లు మాజీ సిద్ధరామయ్య అన్నారు. రాత పూర్వకంగా తమ మద్దతును గవర్నర్‌కు అందజేశామని... ఆయన నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామన్నారు. కాంగ్రెస్‌తో కలిసి తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు జేడీఎస్ నేత కుమార స్వామి. తమకే ఎక్కువ బలం ఉందని గవర్నర్ దృష్టికి తీసుకొచ్చామని... ఆయన నిర్ణయాన్ని బట్టి ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామన్నారు. మరి ఈ పొలిటికల్ గేమ్‌లో... తన కోర్టులో ఉన్న బంతిని గవర్నర్ ఎటు వైపు నెడతారో చూడాలి.

ఏం జరగనుంది?

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అయితే ఏ పార్టీకి పూర్తి మెజార్టీ లభించలేదు. మొత్తం 224 స్థానాలకు 222 స్థానాల్లో మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. భాజపా అత్యధిక స్థానాలు సాధించినప్పటికీ మెజార్టీ రాలేదు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుపై రాజకీయం ఆసక్తికరంగా మారింది. భాజపాకు ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారం దక్కకూడదన్న యోచనలో ఉన్న కాంగ్రెస్, జనతాదళ్ సెక్యులర్‌కు మద్దతు ప్రకటించింది. కుమారస్వామి సీఎంగా బాధ్యతలు చేపడితే బయటనుంచి మద్దతు ఇస్తామని ప్రకటించింది. ఇందుకు దేవెగౌడ కూడా సానుకూలంగా స్పందించారు. అయితే ఎవరికి సీఎం పగ్గాలు అప్పగించాలన్న అంశం పూర్తిగా గవర్నర్ చేతుల్లో ఉంది. గతంలో ఉన్న రాజ్యాంగ సంప్రదాయాలను అనుసరించి అధికస్థానాలు సాధించిన పార్టీకి ప్రభుత్వ బాధ్యతలు అప్పగించి శాసనసభ విశ్వాసాన్ని నిరూపించేందుకు నిర్ణీత గడువు ఇవ్వాలని రాజ్యాంగ నిపుణులు తెలిపారు.

దీని ప్రకారం ఇలా ఉండే అవకాశముంది...

మొదటి అవకాశం భాజపాకు ఇవ్వాల్సి ఉంటుంది. యడ్యూరప్పకు పగ్గాలు అప్పగించి నిర్ణీత సమయంలోగా సభ విశ్వాసాన్ని పొందాలని గవర్నర్ ఆదేశించవచ్చు. జేడీఎస్-కాంగ్రెస్‌లు తమను మొదట పిలవాలని పట్టుబట్టినా దానికి అంతగా ప్రాముఖ్యత ఉండకపోవచ్చు. ఎన్నికలకు ముందు కుదిరిన కూటములకు విలువ ఉంటుంది. ఎన్నికల అనంతరం ఏర్పడిన కూటములను అప్పటికప్పు డు అంతగా పరిగణనలోకి తీసుకోకపోవచ్చు. దీంతో భాజపానే గవర్నర్ మొదట ప్రభుత్వ ఏర్పాటుకు పిలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

జనతాదళ్ సెక్యులర్, కాంగ్రెస్‌లు కలిసి తమకు మద్దతిస్తున్న సభ్యుల పేర్లను గవర్నర్‌కు సమర్పించవచ్చు. వాటిని పరిశీలించిన గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటు చేయమని వీరిని కోరవచ్చు. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేయలేనని భాజపా తిరస్కరిస్తే తప్ప వీరికి అవకాశం రాకపోవచ్చు. అయితే కొత్తగా ఏర్పడే ప్రభుత్వాలు సుస్థిరంగా ఉండాలని గవర్నర్ యోచిస్తే వీరి అభ్యర్థనను మన్నించవచ్చనే వాదన వినిపిస్తోంది

జనతాదళ్ సెక్యులర్ మద్దతుతో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలను కొట్టిపారేయలేం. 2006-07 మధ్య కాలంలో జేడీఎస్-భాజపా సంకీర్ణ ప్రభుత్వానికి కుమారస్వామి సారథ్యం వహించిన విషయం తెలిసిందే. రొటేషన్ పద్ధతిలో సీఎం పదవిని పంచుకునేలా ఈ సారి ఒప్పందం కుదిరే అవకాశముంది. పార్టీ అధినేత దేవెగౌడ మాటే జేడీఎస్ శ్రేణులకు శిరోధార్యం. అందుకనే దేవెగౌడ ఏం నిర్ణయం తీసుకుంటారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా మొదటి పిలుపు అధిక స్థానాలు సాధించిన పార్టీగా భాజపాకు అందాలన్నది రాజకీయనిపుణుల ఏకాభిప్రాయం. ఇందులో సందేహాలకు తావు లేదు.

మోదీ కోసం తన స్థానాన్ని వదులుకున్నారు..

కర్ణాటక గవర్నర్ వాజుభాయి వాలా గుజరాత్ మాజీ భాజపా నేత. 2002లో నరేంద్ర మోదీ కోసం తన నియోజకవర్గాన్ని వాజుభాయి వదులుకున్నారు. అనంతరం గుజరాత్‌లో మోదీ ప్రభుత్వంలో ఆయన ఆర్థిక శాఖమంత్రిగా బాధ్యతలు కూడా నిర్వర్తించారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కర్ణాటక గవర్నర్‌గా ఆయన్ను నియమించారు.


గవర్నర్‌ను కలిసిన యడ్యూరప్ప, కుమారస్వామి

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన భాజపా సీఎం అభ్యర్థి యడ్యూరప్ప గవర్నర్‌ను కలిశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని ఆయనను కోరారు. ఈ ఎన్నికల్లో భాజపా 104 స్థానాల్లో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించగా.. 78 స్థానాలతో కాంగ్రెస్ రెండోస్థానంలో నిలవగా.. 38 స్థానాలతో జేడీఎస్ మూడో స్థానంలో నిలిచి కింగ్‌మేకర్‌గా మారింది.

# ఉగ్రనరసింహుని ఆలయ సందర్శనకు అనుమతి

హొసపేటె : పెద్దఎత్తున ఈదురుగాలులు వీయడంతో హంపీ ప్రాంతంలోని ఉగ్రనర సింహ ఆలయం వద్ద ఓ చెట్టు నేలకూలింది. ఆలయం దారికి అడ్డంగా కొమ్మలు పడి పోయాయి. హంపీకి వచ్చిన సందర్శకులు, పర్యాటకులను అక్కడికి అనుమతించలేదు. కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది గత రెండు రోజుల నుంచి శ్రమపడి నరసింహుడి ఆల యానికి అడ్డంగా పడిన చెట్టు కొమ్మలను నరికి, పర్యాట కులకు, సందర్శ కులకు మళ్లీ స్వామి దర్శనం లభించేలా చేశారు. ఆదివారం నుంచి సందర్శకులు స్వామిని దర్శిస్తున్నారు. స్వామివారి ఆలయ ద్వారం వద్ద చెట్టు కొమ్మలు కూలడంతో ఆ స్మారకానికి ఎలాంటి హాని కలగలేదని పురావస్తు శాఖ అధికారులు పేర్కొన్నారు.

చెట్టును కూకటివేళ్లతో పెకిలించకుండా, వేరు నుంచి ఐదడుగుల ఎత్తు మేరకు విడిచిపెట్టి కొమ్మలను కత్తిరించారు.



# విజయభాను సంపాదకీయం

## ధూళి తుఫాను బీభత్సం

మన దేశాన్ని వాతావరణ మార్పు వల్ల కలిగే ప్రకృతి బీభత్సాలు వెంటాడుతున్నాయనేది తాజా వైపరీత్యాలను బట్టి వీటిని తట్టుకొనే విధంగా మనం సిద్ధపడి లేమని కూడా స్పష్టమైంది. ఈ నెల మొదటి వారంలోనే ధూళి తుఫాను ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో బీభత్సాన్ని సృష్టించింది. దీని నుంచి దేశం తేరుకోక ముందే మళ్ళా ఆదివారం అకాల వర్షం కకావికలు చేసింది. పిడుగులతో కూడిన రాళ్ళవాన, పెనుగాలులు కలిసి అనేకమంది ప్రాణాలు బలిగొన్నాయి. ప్రకృతి వైపరీత్యం మూలంగా వివిధ రాష్ట్రాలలో భారీగా ప్రాణనష్టం జరిగింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే రాళ్ళవాన, పిడుగులు పడి 50 మందికి పైగా మరణించారు. ఎనభై మందికిపైగా గాయపడ్డారు. చెట్లు విరిగిపడ్డాయి, ఇండ్లు కూలిపోయాయి. ఢిల్లీలోనైతే ధూళి తుఫానుకు, భారీవర్షం తోడైంది. రాకపోకలు నిలిచిపోయాయి. ఇద్దరు మరణించారు. డెబ్భై విమానాలను దారి మళ్ళించవలసివచ్చింది. పశ్చిమ బెంగాల్‌లో పన్నెండు మంది మరణించారు. ఈ నెల మొదటివారంలో ధూళితుఫాను మూలంగా ఉత్తర, పశ్చిమ భారతమంతా ఉక్కిరిబిక్కిరయింది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో వంద మందికిపైగా మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. పెనుగాలులు సృష్టించిన విలయానికి ఇళ్లు కూలిపోయాయి, చెట్లు పెకిలించుకుపోయాయి, పంటలు దెబ్బతిన్నాయి. రవాణా, విద్యుత్ వ్యవస్థలు ఛిన్నాభిన్నమైనాయి. కానీ కర్ణాటకలో ఎన్నికలపై చర్చించినంతగా దేశం తరచూ ఎదుర్కోబోతున్న వైపరీత్యాల గురించి మన మీడియా, ప్రజలు పట్టించుకోకపోవడం గమనార్హం. భూగోళం వేడెక్కడం వల్ల చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పుల ప్రభావానికి ఏ దేశం అతీతం కాదు. కానీ ఇప్పటివరకు అమెరికా వంటి దేశాలలో విరుచుకుపడుతున్న తుఫానులు, వానలు, వరదలపైనే ఎక్కువ దృష్టి ఉంటున్న ది. మన దేశం కూడా ఈ వైపరీత్యాలకు అతీ తం కాదనే స్పృహ ఇంకా ఏర్పడలేదు. గత ఏడాది తూర్పు ఆసియా దేశాలతో పాటు మన దేశంలో కూడా భారీ వరదలు సంభవించాయి. మన దేశంలో చాలా రాష్ట్రాలు ఈ విషాదా న్ని అనుభవించాయి. కానీ ఈ వైపరీత్యాలు తరచూ వస్తాయని, ఇందుకు సిద్ధపడాలని భావించడం లేదు. ఉత్తరభారతంలో పిడుగులతో కూడిన వానలు, వరదలు, వేడిగాలులు ఇక ముందు తరచు రావచ్చునని, ఇవి మరింత తీవ్రంగా ఉండవచ్చునని వివిధ దేశాల ప్రభుత్వాలతో కూడిన వాతావరణ మార్పు ప్యానెల్ హెచ్చరించింది. వాతావరణ మార్పే ఉత్తరాది బీభత్సానికి కారణమని కచ్చితంగా చెప్పలేమని వాదించేవారు కూడా, ఇది వైపరీత్యమని అంగీకరిస్తున్నారు. ఇటువంటి వైపరీత్యాలు తరచు చోటుచేసుకోవచ్చునని గుర్తిస్తున్నారు. వేడిగాలులు, గడ్డకట్టే చలి వంటి వాతావరణాల వల్ల ఉత్తర భారతం నివాసయోగ్యంగా ఉండకపోవచ్చుననే రీతిలో హెచ్చరికలు వినబడుతున్నాయి. మనుషులకు అనారోగ్య సమస్యలు తీవ్రంగా తలెత్తుతాయి. ఒకవైపు వాతావరణం వేడెక్కకుండా చెట్లు పెంచడం, కాలుష్యకారకాలను అరికట్టడం వంటి చర్యలు తీసుకుంటూనే, వైపరీత్యాలను ఎదుర్కొనే చర్యలు తీసుకోవాలె. మన దేశంలో భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్నా యి. వైపరీత్యాలలో కూడా తేడా ఉంటుంది. అందువల్ల ప్రాంతానికి అనుగుణమైన చర్యలను తీసుకోవాలె. భవిష్యత్తులో వేడి గాలులు, తుఫానులు, భారీ వర్షాలు మొదలైనవి కాలంగాని కాలంలో వచ్చిపడుతూ జన జీవనాన్ని కల్లోల పరుస్తాయనడంలో సందేహం లేదు. ఈ వైపరీత్యాలు వ్యవసాయాన్ని తీవ్రంగా దెబ్బతీయవచ్చు. ప్రకృతి బీభత్సాలు చోటు చేసుకున్నప్పుడు, జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే నగరాలలో సహాయ కార్యక్రమాలు చేపట్టే పరిస్థితి కూడా ఉండదనేది చెన్నై వరదల వల్ల తెలిసివచ్చింది. కరెంటు ఉండదు, తాగడానికి మంచినీళ్ళు కూడా దొరకవు. రవాణా వ్యవస్థ దెబ్బతింటుంది కనుక సహాయ కార్యక్రమాలు చేపట్టడం కష్టమవుతుంది. బాధితులకు వైద్య సదుపాయం అందదు. వాతావరణ మార్పు ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంటుంది. అమెరికాతో పాటు అభివృద్ధి చెందిన దేశాలలోని నగరాలలో మౌలిక సదుపాయాల కల్పనను వాతావరణ మార్పుల నేపథ్యంలో కొత్తగా రూపొందించుకుంటున్నారు. ప్రకృతి బీభత్సాలకు తట్టుకొని నిలిచే రీతిలో సదుపాయాల కల్పన ఉండాలనే స్పృహ పెరిగింది.

### కర్ణాటకలో గెలుపు కోసం

# రూ.10,500 కోట్లు బిజెపి ఖర్చు..

### సిఎంఎస్ సర్వే: మంత్రి సోమిరెడ్డి




నెల్లూరు:కర్ణాటక ఎన్నికల ఫలితాలపై వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో బిజెపి విజయం స్వచ్ఛమైనది కాదున్నారు. ఇవి అసలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికలు కావన్నారు. ఆ రాష్ట్రంలో 222 సీట్ల కోసం బిజెపి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని ఆరోపించారు. ఈ ఎన్నికల కోసం బిజెపి రూ.10,500 కోట్లు ఖర్చుపెట్టిందని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్(సీఎంఎస్) సర్వే తేల్చిందని సోమిరెడ్డి చెప్పారు. 130 కోట్ల మంది ప్రజలు బీజేపీకి దేశాన్ని పాలించే అధికారం ఇస్తే కేంద్ర ప్రభుత్వ పెద్దలు, ఆర్ఎస్సెస్ ప్రతినిధులు అందరూ కర్ణాటకలో తిష్ట వేసి ప్రాణాలొడ్డారని అన్నారు. బిజెపి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పార్టీని ఫినిష్ చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మొన్నత్రిపుర ఎన్నికల సందర్భంగా వేల కోట్లు ఖర్చుపెట్టిన బిజెపి ఇప్పుడు కర్ణాటకలో కూడా అదే రాజకీయం చేసిందన్నారు. మిగిలిన పార్టీలకు ఎవరైనా ఆర్థికసాయం చేస్తే ఐటీ దాడులు చేయించి బెదరగొట్టిన నైజం బీజేపీదని, ఇంత చేసినా కర్ణాటక ప్రజలు బీజేపీకి పూర్తి మెజార్టీ ఇవ్వలేదని విమర్శించారు. కర్ణాటకలో కాంగ్రెస్ కి వచ్చిన ఓట్లతో పోలిస్తే బీజేపీకి వచ్చిన ఓట్ల శాతం కూడా తక్కువేనన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగింది ఒక్క కర్ణాటకలోనే నని, కానీ 2019లో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతాయని..అప్పుడు బీజేపీ ఆటలు సాగవని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జోస్యం చెప్పారు. మోదీ, అమిత్ షాల వైఖరిని దేశప్రజలందరూ గమనిస్తున్నారని...తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.

మరోవైపు కర్ణాటక ఎన్నికల్లో బిజెపి గెలుపు విషయమై ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు స్పందించారు. కర్ణాటకలో సంఖ్య పరంగా బీజేపీ గెలిచినా ఓట్ల పరంగా బీజేపీది ఓటమేనన్నారు. అక్కడ 60 శాతానికి పైగా ప్రజలు బీజేపీని వ్యతిరేకించారని చెప్పారు. ఇక బిజెపి ఆరోపిస్తున్న విధంగా కర్ణాటక ఎన్నికల్లో టీడీపీ ఎక్కడా ప్రచారం చేయలేదని స్పష్టం చేశారు. ఇదే విషయమై మరో మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ మోడీ నియంతృత్వ విధానాల పట్ల కర్ణాటక ప్రజలు విసిగిపోయారని చెప్పారు. అయితే బీజేపీపై ఉన్న వ్యతిరేకతను ఓట్ల రూపంలో మలుచుకోవడంలో కర్ణాటకలోని బీజేపీయేతర పార్టీలు విఫలం అయ్యాయని విశ్లేషించారు.

అక్కడ బీజేపీకి వచ్చిన ఓట్ల శాతం కేవలం 36 శాతం మాత్రమేనని, ప్రజా వ్యతిరేక నిర్ణయాల వల్లే కర్ణాటకలో బీజేపీకి ఓట్ల శాతం పెరగలేదనేది గమనించాలన్నారు. రాజకీయాల్లో ఓట్లు తక్కువగా వచ్చినా సీట్లు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కర్ణాటకలో అదే జరిగిందని, అక్కడ బీజేపీది కేవలం సాంకేతిక విజయం మాత్రమేనని చెప్పారు.

2019లోనూ ఇదే రిపీట్ అవుతుందని బీజేపీ అనుకుంటే పొరపాటేనని, తమకున్నసమాచారం మేరకు తెలుగువాళ్లు బీజేపీకి వ్యతిరేకంగా ఓటేశారని, ఏదేమైనా కర్నాటక ఎన్నికల ఫలితాలను మరింత విశ్లేషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

# కూలిన ఫ్లైఓవర్

## 12 మంది మృతి

వారణాసి: ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మంగళవారం ఘోర ప్రమాదం సంభవించింది. కంటోన్మెంట్ రైల్వేస్టేషన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఓ ఫ్లైఓవర్ కూలిపోవడంతో దాదాపు 12 మంది కార్మికులు మృతి చెందారు. శిథిలాల కింద సుమారు 50 మంది కార్మికులు చిక్కుకొని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న సహాయక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాలను తొలగించి కార్మికులను రక్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. క్షతగాత్రులను దగ్గరల్లోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఫ్లైఓవర్ కింద నిలిపి ఉంచిన పలు వాహనాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**స్పందించిన సీఎం..**

ఈ ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని సహాయ చర్యల్లో పాల్గొనాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు ఉప ముఖ్యమంత్రి కేశవ్‌ప్రసాద్ మౌర్య వారణాసి వెళ్తారని ఆయన పేర్కొన్నారు.

### కవి సమయం

## సూర్యదేవ దండం

శిరస్సొంచి మొక్కేము సూరుడుకి
సరస్సులో గంగతో - దోసెళ్ళు నీళ్ళతో
దయ సూపవయ్య స్వామి
క్వారీ కొండల్లో - రాళ్ళ బరువు పనివున్నా?
కందకాలు తవ్వుల్లో - గునపాలు చేతున్నా?
బుగ్గి, బురదల్లో - ఒడలిరగ శ్రమగున్నా?
తోడు, నీడ - నీదేనయ్యా...
పనిలో మునిగితే - వేళ్ళెంటో తెలియదు
పగలంత వెలుగుతో - పనితలపే వుండును
వెలుతురు సోకి - శ్రమలే వేగం
పనిలో చేతులు - శ్రమకే భాగం.
గమ్మొత్తు గున్నది - ఈ పొద్దు పొద్దా...
గుంకుపోతున్నావా - పొద్దంత వెలుగుతో...
పొద్దు మునిగేవరకు - ముద్దుల పొద్దా...
పొద్దల్ల పాటుతో - మాసద్దా...
పుడమి నందు పుట్టాము - శ్రమ కోరి
శ్రమలుతోను - పుణ్యానికేగి
సట్టెలతో సల్లంది - ఉట్టెలతో పట్టుకొని
పొద్దుటేళ గూడిడిచి - బయవెళ్ళేము
మల, మల - ఎండలోన
చెమటలతో - ఎంతైన
తప్పదు సుమా...
ఈ పాటు?
నడుచును సుమా...
మా తోటు?
ఎగుడు, దిగుడు కొండైనా...
బండ బరువు లావైనా...
పనిభారం - మాదే కాదా?
సూర్యస్వామి...
సూర్య దేవ...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు


## పంచాంగం

మాసం : అధిక జ్యేష్ట ; తిథి: పాడ్యమి మ.3.57; కృత్తిక ఉ.10.22; రా.వ.1.35ల 3.07.
బుధవారం 16-05-2018

**మేషం** : బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. **కర్కాటకం** : మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంట ర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** :ఆత్మీ యుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపా రాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధ వ్యాలు మీ పురో భివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటం కాలను అధిక మిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** : స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదు ర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవు తారు. **ధనుస్సు** : స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. **మకరం** : మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయా లేర్పడతాయి. స్వయం కృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపు తారు. **కుంభం** : వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అను కోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్య క్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. స్థిర చరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు సిద్ధం చేస్తారు.

### సంకీర్తన

# లక్ష్మీపార్వతులు అభయమిచ్చే శుభమాసం



కార్తీకమాసంలో ప్రత్యేకతను సంతరించుకుని కనిపిస్తే, శ్రావణమాసంలో మంగళ .. శుక్రవారాలు విశిష్టతను సంతరించుకుని కనిపిస్తాయి. కార్తీకమాసం శివకేశవులకి ఎంత ఇష్టమైనదో, శ్రావణ మాసం లక్ష్మీపార్వతులకి అంత ప్రీతికరమైనది. ఈ మాసంలో గౌరీదేవిని పూజిస్తుంటారు. మంగళ గౌరి ఆరాధనలో భాగంగా నోములు, వ్రతాలు చేస్తుంటారు. సంతాన సౌభాగ్యాలను ఆ తల్లి రక్షిస్తూ ఉంటుందని విశ్వసిస్తుంటారు. శ్రావణ మాసంలో సోమవారం ... మంగళవారం ... శుక్రవారం ... పౌర్ణమి విశిష్టమై నవిగా చెబుతుంటారు. శ్రావణ సోమవారం రోజున చేసిన శివారాధన అద్భుతమైన ఫలితాలను ఇస్తుం దని మహర్షులు చెప్పడం జరిగింది. ఈ రోజున సాక్షాత్తు విష్ణుమూర్తి కూడా శివరాధాన చేస్తాడట. అందువలన ఈ రోజున పరమశివుడిని భక్తితో అభిషేకించిన వారిని ఆయనతో పాటు విష్ణువు కూడా అనుగ్రహిస్తాడని అంటారు. ఇక అమ్మవారిని మంగళ గౌరీ అంటారు కనుక మంగళవారం రోజున అమ్మవారిని పూజిస్తూ 'శ్రావణ మంగళ వారం' నోము నోచుకుంటూ వుంటారు. తమ సౌభాగ్యాన్ని కాపాడమంటూ వివాహిత స్త్రీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ నోము నోచుకుంటారు.

**కనకధారా స్తోత్రం:**

సాధారణంగా శుక్రవారాన్ని ఎంతగానో ఇష్టపడే లక్ష్మీదేవి, శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం రోజుని మరింత ఇష్టపడుతుంది. వేంకటేశ్వర స్వామిది 'శ్రవణా నక్షత్రం' ... అందువలన ఈ మాసం అంటే అమ్మవారు ప్రత్యేకమైన అభిమానాన్ని చూసేతుంది. ఈ శ్రావణ మాసపు శుక్రవారం రోజున మహాలక్ష్మిని ఆరాధించడం వలన సకల సంపదలు లభిస్తాయని చెబుతారు. అదే విధంగా గోలక్ష్మి (ఆవు)ని పూజించిన వారికి సమస్త దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని అంటారు. ఈ రోజున అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి... 'కనకధారా స్తోత్రం' చదువుకున్నట్ట యితే, సిరిసంపదలు కలుగుతాయి. ఇక పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున అందరూ 'వరలక్ష్మీ వ్రతం' జరుపుకుంటారు. ఈ రోజున ప్రతి ఊరు ... ప్రతి వీధి ... ప్రతి ఇల్లు వ్రతాలతో ... పేరంటాళ్ళతో కళకళలాడుతూ కనిపిస్తుంటాయి. ఈ వ్రతం జరుగుతోన్న ప్రదేశాలకు లక్ష్మీదేవి నేరుగా వస్తుందని అంటారు. ఇక శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో విశిష్టత వుంది. ఈ 'శ్రావణ పౌర్ణమి' రోజున 'రక్షాబంధన్' పండుగ జరుపుకుంటారు. జ్ఞాన స్వరూపంగా 'హయగ్రీవ స్వామి' ... పరిపూర్ణ అవతారంగా 'శ్రీ కృష్ణుడు' జన్మించింది ఈ మాసంలోనే. దైవ సంబంధమైన ఇన్ని వేడుకలకు వేదికగా నిలిచిన కారణంగానే శ్రావణమాసాన్ని అంతా ఆహ్వానిస్తారు ... ఆరాధిస్తారు.

**శ్రావణ మాస విశిష్టత**

శ్రావణ మాసం అంటే శుభ మాసం. శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటారు, నభో అంటే ఆకాశం అని అర్థం. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవి. ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి ,నాగ పంచమి పుత్రాదా ఏకాదశి ,దామోదర ద్వాదశి ,వరహ జయంతి ఇలా అనేక పండుగలు వస్తాయి. శ్రావణ మాసం చంద్రుడి మాసం కూడా, చంద్రుడు మనఃకారకుడు. అంటే సంపూర్ణముగా మనస్సు మీద ప్రభావము చూపే మాసము. ఈ మాసమందు రవి సంచరించు నక్షత్రముల ప్రభావము చంద్రుని మూలకముగా మన మీద ప్రభావం చూపును. చంద్రుని చార నుంచి జరగబోవు దుష్ఫలితాలను నివారించుటకు, మంచి కలిగించుటకు, ధర్మాచరణములను పండుగగా ఆచరించడం నియమమైనది.

మనస్సు మీద మంచి ప్రభావము ప్రసరించి పరమార్థము వైపు మనస్సును త్రిప్పుకొని మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వలన కలిగే అస్తవ్యస్త అనారోగ్యముల నుండి తప్పించుకొను టకు, మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం శ్రావణ మాసంలో వచ్చే పండుగలలో నిర్దేశించిన ఆచారా లను పాటించడం ముఖ్యోద్దేశమైనది. ఈ మాసంలో వచ్చే సోమవారాలలో శివ భక్తులు ఉపవాసాలుంటారు. దీక్షతో ఉపవాసం ఉండి, శివుడికి అన్ని రకాల అభిషేకాలు నిర్వహిస్తారు. పార్వతి దేవికి కుంకుమ పూజ చేస్తే ఐదవతనం కలకాలం నిలుస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్మ్ముతారు శ్రావణ మంగళవారం శ్రీ కృష్ణుడు ద్రౌపదీదేవికి, నారద మునీంద్రుడు సావిత్రిదేవికి ఉపదేశించిన మంగళగౌరి వ్రతము ఈ మాసం లో ఆచరించడం ఎంతో ప్రాసస్థ్యమైనవి. మంగళగౌరి కటాక్షం ఏ స్త్రీల పై ఉంటుందో వారికి వైధవ్య బాధ ఉండదు. సర్వవిధ సౌభాగ్యాలతో వారు వర్ధిల్లుతారు.

**శ్రావణ శుక్రవారం**

ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారంనాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. వరలక్ష్మి దేవిని షోడసోపచారాలతో పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, అయిదవతనం, సంతానాభివృద్ధి కలకాలం ఉంటాయని పెద్దలు చెప్పారు.

లక్ష్మి దేవి భక్త సులభురాలు. ధనం, భూమి, విజ్ఞానం, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, బలం ఈ అష్ట శక్తులని అష్టలక్ష్ములుగా ఆరాధి స్తాము. శ్రీ మహావిష్ణువు లోకాలన్నింటిని రక్షించే వాడు, ఈ శక్తులన్నీ ఈయన ద్వారా ప్రసరించేవే.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

### విశాఖ విమానాశ్రయంలో

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాఖపట్నం: శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు, గ్రామ సభలో పాల్గొనేందుకు వెళుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మంగళవారం విశాఖపట్నం విమానాశ్రయంలో జిల్లా ఉన్నత అధికారులు ఘన స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రిని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, పోలీస్ కమిషనర్ టి.యోగానంద్, వుడా ఉపాధ్యక్షులు పి.బసంత్‌కుమార్, జివియంసి కమిషనర్ ఎం.హరినారాయణన్, పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్‌దేవ్‌శర్మ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు. స్వల్ప విరామం అనంతరం ముఖ్యమంత్రి హెలీకాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలానికి బయలుదేరి వెళ్లారు.

### 72వ వార్డు విజినిగిరిపాలెంలో

## కుక్కకాటుతో మహిళ మృతి



సింహాచలం: సింహాచలం 72వ వార్డ్ పరిధి విజినిగిరి పాలెంకు చెందిన రేవళ్ల సత్యవతి అనే మహిళ రెండురోజుల క్రితం లండ గరువు ప్రాంతం లో కుక్కకాటుకు గురికాగా ఆమె మూడ నమ్మకాలతో విజయనగరంలో రాగిరేకు తో నయం అవుద్దని భావించి అక్కడ వైద్యం చేయించుకోగా వ్యాధి ముదరడంతో కుటుంబసభ్యులు కేజీహెచ్ లో చేర్పించగా వైద్యం తీసుకుంటూ మంగళవారం నాడు మరణించింది స్థానికులు మాట్లడుతూ మూఢనమ్మకం వలన తనుచెనిపోయిందని ముందే కెజిహెచ్ కి వెళ్లుంటే బ్రతికేదని వాపోయారు.

### గంటా క్యాంపు కార్యాలయంలో

## భీమిలి డివిజన్ సమస్యలపై ప్రత్యక సమావేశం



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయం లో భీమిలి జోన్ టి.డి.పి అద్యక్షులు గంటా నూకరాజు ఆద్వర్యం లో భీమిలి డివిజన్ సమస్యల పై ప్రత్యక సమావేశం నిర్వహించారు.ఇందులో పేదవారికి సొంత ఇల్లు కల నెరవేరలేదని గడిచిన నాలుగు సంవత్సరాల నుండి వారికీ న్యాయం జరగలేదని,అలాగే మంచి నీటి ఎద్దడి తీవ్రం గా ఉన్నందున సంభందిత అధికారులతో చర్చించాలని, అలాగే ఎన్.టి .ఆర్.బరోసా పథకం క్రింద ఇల్లు మంజూరు అయిన లబ్ది దారులకు ఋణం మంజూరు లో జాప్యం జరుగుట వలన లబ్ది దారులు చాల ఇబ్బంది పడుచున్నారని, ఇంకా పలు సమస్యలపై మంత్రి వర్యులు ను కలసి ఆయన తో చర్చించాలని సమావేశం లో నిర్ణయించారు.ఈ కార్యక్రమం లో గాడు సన్యాసినాయుడు,కోండ్రు. శేఖర్,కె.నాగరాజు, జి.పోలిరాజు,పి.యోగి,గిడుతూరి శ్రీనివాసరావు, యఎం.సంజజీవ్, దాసరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు



విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం 8 గంటలకు దేవాలయం అర్చ కులు చాణక్య ఆధ్వ ర్యంలో వేదపండితులు మంగళా శాసనాలతో సింధూరం, తమలపాకులతో ప్రత్యేక పూజలను చేశారు. ఈ పూజలలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ డైరక్టర్ నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, ఎం.వి.రమణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనకాపల్లి అభివృద్ధి తెలుగుదేశం చలువే

### మినీ మహానాడులో ఎంపీ, ఎమ్మెల్యేలు






అనకాపల్లి : అనకాపల్లి నియోజవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ చలువేనని, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావురావు అన్నారు. పట్టణంలోని గవరపాలెంలో ఉన్న గౌరీ సేవా సంఘం కొణతాల సుబ్రమణ్యం ఏసీ కళ్యాణ మండపంలో మంగళవారం అనకాపల్లి నియోజవర్గం మినీ మహానాడు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని, అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరిగిందన్నారు. మిగిలినవి ఏమైనా ఉంటే రానున్న రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని హామీలను నెరవేర్చారని చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, చెప్పారు. గ్రామాల్లో రోడ్లు, విద్యుత్ దీపాలు, కాలువల నిర్మాణం ఎన్నడూ లేని విదంగా జరిగిందన్నారు. ప్రజల కనీస సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించడం జరిగిందన్నారు. ఇల్లులేని ప్రతీ పేదవాడికి ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల లోపు అందరి లబ్దిదారులకు ఇళ్లులు అందజేయడం జరుగుతుందన్నారు. మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యకర్తల మనోవబావాల మేరకు అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. విజయవాడలో ఈనెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడును జయప్రదం చేయాలని, కోరారు. ముందుగా కశింకోట జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, ఆర్ఈసీఎస్ చైర్మన్ మలసాల రమణారావు, అనకాపల్లి ఎంపిపి కొణతాల వెంకటసావిత్రి, కశింకోట ఎంపిపి పంచదార్ల లక్ష్మి, మాజీ ఎంపిపి సుబ్బలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కాంగ్రేగుల సత్యవతి, కెకెవిఎ నారాయణరావు, జిల్లా పార్టీ కార్యదర్శి బుద్దనాగజగదీష్, మళ్ల సురేంద్ర, మార్కెట్‌కమిటీ చైర్మన్ కాయల మురళీ, తదితరులు ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.

నియోజకవర్గం నలుమూల నుండి విచ్చేసిన కార్యకర్తలతో సమావేశ మందిరం కిక్కిరిసింది. తెలుగుదేశం పార్టీకి ఎన్టీఆర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అనుగుణంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణం, కశింకోట, అనకాపల్లి మండలంకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డుమెంబర్లు , కార్యకర్తలు అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గెడ్డలు, కాలువల పూడిక తొలగింపునకు


# సవివర ప్రతిపాదనలు సమర్పించండి

**- కమిషనర్ హరినారాయణన్**

విశాఖపట్నం : వర్షాకాలంలో గెడ్డలు, కాలువలు పూడిక తొలగించడానికి ప్రీ మాన్‌సూన్ కార్యాచరణ సవివర ప్రతిపాదనలు సమర్పించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో జివియంసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, యుసిడి, ప్రజారోగ్యశాఖ అధికారులతో మంగళవారం వివిధ అంశాలపై సమీక్షించారు. గెడ్డల పూడికతీత పనులను అవసరమైనచోట నిర్వర్తించాలని, పూడికతీత పనులపై ఎటువంటి అపోహలకు తావివ్వరాదని పేర్కొన్నారు. గెడ్డలు పరిశీలించి పనులు నిర్వర్తించాలని, గెడ్డలు క్లియర్‌గా, చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మేషిన్లు ఉపయోగించడానికి వీలు లేని చోట మాన్యువల్‌గా పనులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. పనులను సంబంధిత పర్య వేక్షక ఇంజనీర్ల ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. మే నెల 25 నాటికి గెడ్డల పూడికతీత పనులను ప్రారంభించాలని పేర్కొన్నారు. అనంతరం అందరికి హౌసింగ్ సి.యం.ఏ.వై (ప్రధానమంత్రి ఆవాస్ యోజన) గృహాల నిర్మాణం గురించి సమీక్షించి పలు సూచనలు చేశారు. పి.యం.ఏ.వై గృహాల లబ్దిదారుల ఎంపిక, స్లమ్స్ క్లియరెన్స్ పై ప్రత్యేక శ్రద్ధవహించాలని సూచించారు.సమావేశంలో యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్, సిసిపి విద్యుల్లత, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లతోబాటు, అందరు జోనల్ కమిషనర్లు, ఏసిపిలు, ఏ.యం.ఓ.హెచ్‌లు, ఏపిడిలు పాల్గొన్నారు.

### విజయనగరం-సాంస్కృతిక నగరం

# పుస్తకాన్ని విడుదల చేసిన కలెక్టర్



విజయనగరం : ఐడియా ఫస్ట్, విశాఖపట్నం అనే సంస్థ రూపొందించిన విజయనగరం- సాంస్కృతిక నగరం (Vizianagaram the land of culture) అనే పుస్తకాన్ని జిల్లా కలక్టర్ మరియు జిల్లా పర్యాటక మండలి చైర్మన్ వివేక్ యాదవ్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంస్థ రూపొందించిన ఈ కాఫీ టేబుల్ పుస్తకంలో విజయనగరం-సాంస్కృతిక వైభవం, పట్టణ చరిత్ర మరియు సంస్కృతికి సంబంధించిన ఆకర్షణీయ మైన ఛాయాచిత్రాలు మరియు కళాత్మక దృష్టాం తాలు ద్వారా చదువరులను కట్టి పడేస్తుందని అభినందించారు. ఈ శక్తివంతమైన పట్టణం యొక్క విభిన్న అంశాలకు అంకితం చేయబడిన వివిధ విభాగాలతో, చరిత్రలో, నిర్మాణ శైలిలో, ప్రార్థనా స్థలాలు, జానపద కళలు ప్రస్ఫుతించేలా తీర్చి దిద్దరాని, ప్రఖ్యాత వ్యక్తులు ఈ పట్టణానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇచ్చిన విషయం గుర్తు చేసారని తెలిపారు. ఈ పుస్తకం తుది ప్రతి పూర్తైన తరువాత అందరికి అందుబాటులో లబించేల చూడాలని, అన్ని రాష్ట్రాలకు, జిల్లాలకు పంపించాలని, ప్రముఖ పర్యాటక కేంద్రాలు,హొటల్లు, రైల్వే, బస్సు స్టేసన్‌లలో లబించేల చూడాలని జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి ఎస్.డి. అనితను కలెక్టర్ ఆదేశించారు. పుస్తకం రూపకల్పనలో భాగం పంచుకున్న ఐడియా ఫస్ట్ సంస్థ ప్రతినిధి శిల్పాంజని దంతు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ స్ఫూర్తితో వారి దృక్పథంతో ఈ పుస్తకం రూపొందించామని, విజయనగరంలోని పలువురు ప్రముఖ వ్యక్తులు, వాస్తవ పరిస్థితులను ఈ పుస్తకానికి జోడించడంలో 20 మంది బృందం పాల్గొన్నారని వివరించారు. ఈ సంస్థ ద్వారా ప్రత్యేకమైన కళాకారులు, డిజైనర్ల బృందం అద్భుతమైన అనేక ఆకర్షణీయమైన కోణాలను ప్రదర్శించారని, అనేక వైవిధ్యమైన అంశాలపై వివరణాత్మకంగా, లోతైన సమాచారంతో రూపొం దించటంలో సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడియా ఫస్ట్ సంస్థ ప్రతినిధి విష్ణు దంతు, డి.పి.ఆర్.ఓ గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా శేఖర్



అనకాపల్లి : వినియోగదారుల హక్కుల సంఘం వేదిక జిల్లా కన్వీనర్‌గా దొడ్డి చంద్రశేఖర్ ఎంపికయ్యారు. పట్టణంలోని ఒక హోటల్‌లో జరిగిన, జిల్లా సమావేశంలో సంస్థ ప్రతినిధులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైట్‌కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ ప్రశాంతి నికేతన్ విద్యాసంస్థల అధినేత డివి శ్రీనివాసరావు తదితరులు చందశేఖర్‌ను అభినందించారు. ముందుగా సమావేశాన్ని రత్నాకర్ ప్రారంభిస్తూ ప్రసంగించారు. వినియోగదారుల హక్కుల కోసం సంస్థ పనిచేయాలని సూచించారు. ఎన్నో విదాలుగా వినియోగదారులు మోస పోతున్నారని అటువంటి వారికి అండగా నిలవాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎంపికచేసారు. జాతీయ అధ్యక్షుడు వికాస్ పాండే ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను అభినందించారు.

### ఎస్.వి.ఎల్.ఎన్ ఎన్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## అదనపు భవనం నిర్మాణానికి శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలిలో మంగళవారం ఎస్.వి.ఎల్.ఎన్ ఎన్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలుగు కోట్ల రూపాయలతో అదనపు భవనం నిర్మాణానికి మంత్రివర్యులు గంటా. శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ భవనము ను ఆరుమాసాల లోపూర్తి చెయాలని కోరారు ,కలశాల లో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ,సిబ్బంది, భీమిలి మండల ఎంపీపీ యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్,గంటా ప్రతినిధి చిక్కాల.విజయబాబు, జడ్పీటీసీ ఎస్.అప్పారావు, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గాడు వెంకటప్పడు, అర్బన్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు పాశర్ల ప్రసాద్ గారు, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా.నూకరాజు, పి.యోగి, కాసరపు.నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీడి పంట నిల్వకు గోదాం సౌకర్యం

రోలుగుంట : జీడి పంట నిల్వకు తమశాఖ ఆద్వర్యంలో గోదాం సౌకర్యం ఉందని ఉద్యానశాఖ ఏఒ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాయితీపై పంపిణీ చేసిన జీడి మొక్కల సాగుదారులను కలిశారు. సాగు, పంట అభివృద్ధికి అవసరమైన సూచనలు సలహాలు చేశారు. కొంత మంది రైతులు ఆమెతో జీడిపిక్కల ధర తగ్గిపోయిందని, సీజన్ ప్రారంభంలో కిలో రూ.162 నుంచి రూ.165 పలికే ధర వారం రోజుల పాటు అలాగే ఉండి ఒక్కసారిగా కిలో రూ.130 నుంచి ప్రస్తుతం రూ.120కు పడిపోయిందని తెలిపారు. ప్రభుత్వం మార్కెటింగ్ సౌలభ్యం కల్పించి ఆదుకోవాలని కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ ప్రభుత్వం మార్కెటింగ్ చేసే అవకాశం లేదని, అయితే పెదబడ్డేపల్లి మార్కెటింగ్ యార్డులో జీడి పిక్కలు దాచుకునే అవకాశం కల్పించిందని రైతులకు సూచించారు.

### మోడల్ స్కూల్ విద్యార్థులకు

## మంత్రి గంటా అభినందనలు

రావికమతం : మండలంలోని మరుపాక ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులను విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10/10 జిపిఎ సాధించిన విద్యార్థులను ఏయూ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోడల్ స్కూల్‌కి చెందిన 14 మంది విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ కృష్ణవేణిని కూడా ఆయన అభినందించారు. రాష్ట్రంలో పదో తరగతి ఫలితాలలో మరుపాక మోడల్ స్కూల్ రెండవ స్థానం దక్కించుకోవడం పట్ల కూడా ఆయన సిబ్బందిని కొనియాడారు. స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ జి.సత్తిబాబు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి అక్రిడేటెడ్ జర్నలిస్టుల క్రికెట్ టోర్నీ ఫలితాలు



విశాఖపట్నం : పోర్టు స్టేడియంలో మంగళవారం నెల్లూరు, వీజేఎఫ్1జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో వీజేఎఫ్1 మూడు వికెట్‌ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెల్చిన నెల్లూరు జట్టు 8 వికెట్‌ల నష్టానికి 117 పరుగులు చేసింది. జుట్టులో జగదీష్ 72 పరుగులు (5ఫోర్లు, 5సిక్స్) చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిని బౌలర్లు శంకర్ 3 వికెట్‌లు, బాలరాజు 2 వికెట్‌లు, అమిత్, రాజు, సతీష్ లు ఒక్కొ వికెట్ తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వీజేఎఫ్1జట్టు 7 వికెట్‌ల నష్టంతో 121 పరుగులు చేసి విజయం సాధించారు. జట్టులో సుధీర్ 32 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిన బౌలర్లు జనార్ధన్ రెండు వికెట్‌లు తీసుకున్నారు. పోర్టు స్టేడియంలో మధ్యాహ్నం విజయవాడ, విస్జా జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో విజయవాడ జట్టు విజయం సాధించింది. టాస్ గెల్చిన విజయవాడ జట్టు బ్యాటింగ్ కోరుకొని బరిలొనికి దిగింది. 8 వికెట్‌ల నష్టానికి 117 పరుగులు చేసింది. జట్టులో రాజేష్ 33 పరుగులు, సాయి 29 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిన బౌలర్లు శ్రీనివాస్ మూడు వికెట్‌లు తీసుకున్నారు. నాయుడు, ఫిరోజ్, సతీష్, విజయలు ఒక్కొక వికెట్ తీసుకున్నారు.

అనంతరం బరిలోనికి దిగిన విస్జా జట్టు నిర్ణీత ఓవర్లలో 109 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో గయాజ్ 109 పరుగులు, సుమిత్ 17 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిన బౌలర్లు సాయి రెండు వికెట్‌లు తీసుకున్నారు. జింక్ గ్రౌండ్‌లో మంగళవారం ఉదయం చిత్తూర్, విశాఖ రూరల్ జట్లు మధ్య జరిగిన మ్యాచ్ చిత్తూర్ జట్టు 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెల్చిన రూరల్ జట్టు బౌలింగ్ కోరుకోవడంతో బరిలోనికి దిగిన చిత్తూర్ జట్టు 15 ఓవర్లలో 6 వికెట్‌ల నష్టానికి 126 పరుగులు చేసింది. జట్టులో శ్రీను 36 పరుగలు (2ఫోర్లు, ఒక సిక్స్), ఆమర్ 38(2ఫోర్లు, 2సిక్స్), పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిని బౌలర్లు సతీష్ 3 వికెట్‌లు, నారాయణ్1 వికెట్ తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వీజేఎఫ్ రూరల్ జట్టు 14,3 ఓవర్‌లలోనే 85 పరుగులకే అలౌట్ అయింది. జట్టులో సతీష్ 26 పరుగులు, మిజామ 11 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందని బౌలర్లు శ్రీను 3 వికెట్‌లు, ప్రకాష్ 2 వికెట్‌లు, నాజర్ 2 వికెట్‌లు తీసుకున్నారు. జింక్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం తూర్పు గోదావరి, కడప జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లోతూర్పు గోదావరి జట్టు 64 పరుగుల తేడాతో విజయం సాధించింది. ట్యాస్ గెల్చిన తూర్పుగోదావరి జట్టు బ్యాటింగ్ ఎంపిక చేసుకొని బరిలోనికి దిగింది. 14 ఓవర్లలో 116 పరుగులకే కడప జట్టు అలౌట్ అయింది.

జట్టులో సుబ్బు 32 పరుగులు (2ఫోర్లు, ఒక సిక్స్), జయరామరాజు 14 పరుగులు (ఒక సిక్స్), దుర్గాప్రసాద్ 18 పరుగులు (2సిక్స్‌లు ), చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిన బౌలర్లు మురళీ మోహన్ మూడు వికెట్‌లు, గణపతి, సురేంద్రలు చెరో రెండు వికెట్‌లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 12.3 ఓవర్లకు 52 పరుగులకే అలౌట్ అయింది. జట్టులో సురేష్‌బాబు 10 పరుగులు (2ఫోర్లు),సురేంద్ర 10, పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిన బౌలర్లు విజయరామరాజు మూడు వికెట్‌లు, రిజియా, దుర్గాప్రసాద్, ప్రసన్న లు చెరో రెండేసి వికెట్‌లు తీసుకున్నారు.

### పిడుగుపాటుకు గేదె మృతి



నాతవరం : పిడుగుపాటుకు గేదె మృతి చెందింది. నాతవరం మండలం నాతవరం గ్రామా నికి చెందిన పారుపల్లి నూక రాజుకు చెందిన గేదె సోమ వారం పడిన పిడుగుపాటుకు మృతి చెందింది. దీంతో ప్రభు త్వం తనను ఆదుకోవాలని నూకరాజు కోరుతున్నాడు.

EDUCATION
One Sitting (for Discontinued only)
PASS GUARANTEE GUIDANCE
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc., Diploma/B.Tech/M.Tech/10th/Inter/BBM/MBA/MCA
98487 21118
98487 31118

# ఘనంగా నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో గ్రామ దేవతగా వేంచేసిన శ్రీశ్రీశ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సం వైశాఖ బహుళ అమావస్యను పురష్కరించుకొని నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం విద్యుత్ దీపాలరంకరణలతో, బాణాసంచా నడుమ దేవస్థానం వారి ఆద్వర్యం లో అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి మహిళలు సారె, చీర, చలివిడి, వడపప్పు నైవేద్యములు సమర్పించుటకు భక్తులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అమ్మవార్ని దేవస్థానం ఈవో ఎమ్. జితేంద్ర మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది దర్శించారు. ఉత్సవాలను దేవస్థానం టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ దగ్గరుండి పర్యవేక్షించారు. రాత్రి 7గం.ల నుండి గ్రామోత్సవంలో భాగంగా వివిధ దేవతామూర్తుల వేషధారణలు, నేలవేషములు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ శీశ్రీశ్రీ నేరేళ్ళ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

**జనసేన ఆద్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ**

నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అక్కడకు వచ్చే భక్తులు, ప్రజలు, గ్రామస్థులు వేసవి తాపానికి గురికాకుండా జనసేన పార్టీ కార్యకర్త మామిడాల.లోకేష్ ఆద్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ, చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నాగం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బియ్యం నమూనాల సేకరణ

యానాం: నియోజకవర్గంలోని అన్ని రేషన్‌కార్డులకు ఉచితంగా పంపిణీచేయడానికి టెండరులు దాఖలుచేసిన కాంట్రాక్టురు సుముఖ వీరేశ్వర రేస్‌మిల్లు గొడౌన్‌లో ఉచింత బియ్యం నమూనాలను పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పరిశీలించారు.

పుదుచ్చేరి లెఫ్ట్‌నెంట్ గవర్నర్ ఆదేశాలమేరకు ప్రభుత్వం పంపణీచేసె ఉచిత బియ్యం నాణ్యత విషయం లో ఎటువంటి రాజీ పడకూడదన్న నిర్ణయం మేరకు పౌరసరఫారల శాఖ డైరెక్టర్ ఒల్వాన్ 12 తనిఖీ బృందాలను నియమించారు. యానాం ప్రాంతానికి తనిఖీబృందం అధికారులు దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, కోపరేటివ్ ఆఫీసర్ లంకా విద్యాసాగర్, పౌరసరఫరాలశాఖ అధికారి పి. ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ వి. శ్రీను, బృందం గోదాములు తనిఖీచేసి అనంతరం గోదాములకు తాళంవేసి సరకును సీజ్‌చేశారు. నమూనాలను పుదుచ్చేరి ఉన్నతాధికారుల పరిశీలనకు పంపిన తరువాత వారి అనుమతిమేరకు పంపిణీచేయడానికి చర్యలు తీసుకుంటారని అధికారులు తెలిపారు.

# జగన్ ప్రజా సంకల్ప యాత్రతో సామాన్యుల కష్టాలు దూరం

**- డాక్టర్ యనమదల**



కాకినాడ: కాజులూరు మండలం అంద్రంగి గ్రామంలో ఉన్న ప్రజలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని పేద ప్రజలు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి పరిపాలన తరువాత అనేక సమస్యలలో కూరుకుపోయారని, వారి కలలు నెరవేరడం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్యవిభాగం అధ్యక్షులు డాక్టర్ యనమదల మురళీకృష్ణ అన్నారు. సామాన్యుల కష్టాలను, వారి ఆకాంక్షలను తెలుసుకోవడానికి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా సంకల్ప యాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా కాజులూరు మండలం, అంద్రంగి గ్రామం పాటి కనకదుర్గ ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నవరత్నాల పేరిట పేదలందరకూ మేలు చేకూర్చే పథకాలను జగన్మోహన్ రెడ్డి తన ఎన్నికల కార్యక్రమంగా ప్రకటించారన్నారు. జిల్లా మహిళా నేత యనమదల గీత మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలకు, నిబద్ధతకు పెద్దపీట వేస్తూ.. ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ప్రత్యేక హోదా కోసం 2014 నుండి నిలకడగా పోరాటం చేస్తున్నారన్నారు. పార్టీ లోక్ సభ్య సభ్యులు రాజీనామా చేసి, నిరాహార దీక్ష చేసారన్నారు. కేవలం ప్రత్యేక హోదాతో మాత్రమే రాష్ట్ర యువతకు తగిన ఉపాధి అవకాశాలు వస్తాయని, తద్వారా వలసలు తగ్గుతాయని అన్నారు. అనంతరం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 280 మంది స్థానికులకు డాక్టర్ యనమదల మురళీకృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించారు. 35 వేల రూపాయల విలువైన మందులను పంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.టి.సి సభ్యులు చింతపల్లి సాయి ఈశ్వరరావు, బూత్ కమిటి ప్రెసిడెంట్ కుడుపూడి వీరభద్రరావు, రాయుడు నాని బాబు, పంపన వీరవెంకట సత్యనారాయణ, విత్తనాల శ్రీను, బూత్ కమిటి మెంబర్ కుడుపూడి శ్రీను, కుడుపూడి గోవిందు, పెద్ద సంఖ్యలో స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంటనే ఎన్నికలు నిర్వహించండి

## నర్సుల సంఘం అడ్‌హాక్ కమిటీ సభ్యులు జి. శాంతమ్మ

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ నర్సుల సంఘం కాలపరిమితి ముగిసి ఏడాది గడిచిందని వెంటనే ఎన్నికలు నిర్వహించుకకొనేందుకు వీలుగా అర్హులు అందరు సభ్యుత్వాన్ని నమోదు చేసుకోవాలని నర్సుల సంఘం అడాక్ కమిటీ సభ్యులు జి. శాంతమ్మ పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నర్సుల సంఘం కాలపరిమితి 2017 ఏప్రిల్‌తో ముగిసిందన్నారు. సభ్యత్వ నమోదు జరిగితే ముందుగా జిల్లా కార్యవర్గం ఏర్పాలుచేయవచ్చునని తద్వారా రాష్ట్ర కార్యవర్గం ఎన్నుకోవడం సాధ్య పడుతుందని అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ నర్సుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ సభ్యుల మధ్య అంతర్గత కలహాలుపెట్టి, సభ్యత్వం నమోదు చేయకుండా ఆటంకాలు కల్పిస్తున్నారు అని ఆరోపించారు. కల్లబొల్లి మాటలను సభ్యులు నమ్మకుండా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్నికలు త్వరగా నిర్వహించకొనేందుకు వీలుగా సభ్యులు సహకారం అందచేయాలి అన్నారు. రాష్ట్రంలో ఉన్న సీనియర్ సభ్యులు కొంతమంది చెదిరిపోయి వేరే సంఘంలో రాష్ట్ర నాయకులుగా చలామణి అవుతూ, ఆంధ్రప్రదేశ్ నర్సుల సంఘం ఎన్నికల సజావుగా జరగకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నా పాత కమిటీ సభ్యులు నిర్ణయం మేరకు కార్యకలాపాలు కొనసాగించాలని అలాకానిచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అడాక్ కమిటీ సభ్యులు జి.శాంతమ్మ తెలిపారు. అంతేకాకుండా సీనియర్లను కనీస గౌరవం లేకుండా వారికి నచ్చినవారికే ఇష్టం వచ్చినట్లుగా డ్యూటీలు కేటాయిస్తున్నారని ఆరోపించారు

# పేకటరాయుళ్ళ ఆరెస్టు



యానాం: సముద్రతీర ప్రాంతమైన సావిత్రినగర్‌లో పేకటాడుతున్న ఏడుగురు జూదరులను పోలీసులు అరెస్టుచేశారు. మంగళవారం మధ్యాహ్నం సావిత్రినగర్‌లో పేకటాడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్‌సి నితిన్ గోహల్ ఆదేశాలమేరకు సిఐ జి సత్యనారాయణ సావిత్రినగర్‌లో దొమ వీర్రాజు ఇంట్లో జూదమాడుతున్న ఏడుగురుని అరెస్టుచేశారు. సంగాడి మాసరయ్య, కె. నాని, రెకాడి అచ్చియ్య, కె. మల్లికార్జునరావు, సిహెచ్‌ఎ. శ్రీను, బి. సత్యనారాయణ, దోమా విర్రాజులను నుండి 26400 రూపాయల నగదు, ఎనిమిది సెల్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరుపై కేసు నమోదుచేసినట్లు సిఐ జి. సత్యనారాయణ తెలిపారు.

# విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ

యానాం : వేసవి సెలవుల నేపధ్యంలో అన్ని ప్రభుత్వ హైస్కూల్స్‌లో ఐసిటి లాబ్‌ల ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ కల్పించే ప్రక్రియ ముగింపుదశకు వచ్చింది. పుదుచ్చేరి విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ సుందరం ఆదేశాలమేరకు గత నెల 22 నుండి ఉచిత కంప్యూటర్ శిక్షణ యానాంలో మొదలైంది. 8 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ అంశాలపై తరగతులు చేపట్టారు. ఈ తరగతులు ఈ నెల 19తో ముగియనున్నట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు. విద్యార్థుల ఆశక్తినిబట్టి అదనపు సమయం బోధించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధానోపాధ్యాయురాలు పెద్దింటి పద్మావతి ఉపాధ్యాయురాలు సిహెచ్ లక్ష్మీకాంతం తెలిపారు.

# వంచనపై గర్జన పెద్దాపురంలో ప్రచారం

పెద్దాపురం : వైకాపా తలపెట్టిన వంచనపై గర్జన ప్రచారం నేడు పెద్దాపరుం పట్టణంలో కో ఆర్డినేటర్ తోట సుబ్బారావు నాయుడు నాయకత్వంలో ప్రవేశించినది. భారీగా కార్యకర్తలతో తరలివచ్చి మునిసిపల్ సెంటర్‌లోగల అంబేద్కర్ విగ్రహానికి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలవేసి నివాళులర్పించి ముందుకు సాగింది. ప్రజాసంకల్ప యాత్ర జగన్మోహనరెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతూ 2 వేల కిలోమీటర్లు పూర్తిచేసు కున్న సందర్భంగా ప్రతి నియోజకవర్గంలోను వంచనపై గర్జన ప్రచారం ప్రారంభించినట్లు నాయుడు తెలిపారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్ జయ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చినరాజప్పకు సవాలు విసిరిన బొడ్డు బహిరంగ చర్చకు ఆహ్వానం

పెద్దాపురం : ఒక టీవీ ఛానల్‌లో మీరు మాట్లాడుతూ దివంగతనేత మెట్ల సత్యనారా యణ రావుని, నన్ను మీ శత్రువులుగా చెపుతూ హీనంగా, సభ్యతా, సంస్కారం లేకుండా మాట్లా డిన తీరు రాష్ట్ర ప్రజలు అస్యహించుకొనేలా ఉందని బొడ్డు భాస్కరరామారావు తెలిపారు. అత్యంత కీలకమైన హెూంమంత్రి పదవిలో ఉండి నన్ను ఏకవచనంతో వెటకారంగా మాట్లాడం చాలా బాధాకరమని అన్నారు. మీ లాంటి సంస్కార హీనుడికి మిత్రునిగా ఉండే కంటే శత్రువుగా ఉండటమే మేలుఅని భావిస్తున్నానన్నారు.

నేను తెలుగుదేశం పార్టీకి పెద్దాపురం ప్రజలకు పార్టీ పెద్దలకు, ప్రజలకు తెలుసు. పార్టీ పెద్దలు అయిన యనమరామ కృష్ణుడు, జ్యోతుల నెహ్రూవంటి వారి సమక్షంలో బహిరంగ చర్చకు రావలసిందిగా కోరుతున్నాను. నేను పెద్దాపురానికి సొంతమనిషిని, అతిథిని కాను మీ శతృత్వం నాకు సంతోషం అని పేర్కొన్నారు.

# 17, 18 తేదీల్లో డీఈఈ సెట్

చిత్తూరు: డిప్లొమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఎంట్రన్స్ టెస్ట్(డీఈఈ సెట్) ఈ నెల 17, 18తేదీల్లో నిర్వహించనున్నారు.ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి పాండురంగస్వామి తెలిపారు. ఆ తేదీల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు.. ఆపై 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండు విడతల్లో పరీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని చెప్పారు. హాల్ టిక్కెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పరీక్ష కేంద్రాలు తిరుపతిలో జూపార్కు దగ్గర ఉన్న అయాన్ డిజిటల్ జోన్, ఐడీజడ్ రామిరెడ్డిపల్లె, చంద్రగిరిలోని కేఎంఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, రేణిగుంట మండలంలోని వెంకటాపురం వద్ద ఉన్న అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఏర్పాటు చేశామన్నారు.

## ఇల్లు కూలింది నష్టపరిహారం అందజేయాలి



నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ అయ్యన్నపాలెం కామిరెడ్డి దాలినాయుడుకు చెందిన ఇల్లు సోమవారం సాయంత్రం పడిన భారీ పిడుగుల వర్షంకు ఇల్లు పాక్షికంగా దెబ్బతిని కూలిపోయింది. ఇల్లు కూలిపోవడంతో ఇబ్బందిగా ఉందని, నష్టపరిహారం ఇప్పించాలని అధికారులను దాలింనాయుడు వేడుకుంటున్నాడు.

# ఉపాధి కూలీల సమస్యలపై సర్వే

తాళ్లరేవు : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల అనేకసమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం సర్వేనిర్వహిస్తుందని ఆ సంఘ జిల్లా నాయకుడు టేకుమూడి ఈశ్వరరావు అన్నారు. తాళ్లరేవు, పెంక్కివారి పేటలో చెరువు పూడిక పనులుచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది చేసిన పనులకు చెల్లించవలసిన కూలీ బకాయిలు నేటికీ చెల్లించలేదని ఎండలు తీవ్రంగా ఉండటంతో ఉదయం 1 గంట ముందుగా వచ్చినా మధ్యాహ్నం త్వరగా వెళ్ళడాకిని అధికారులు అవకాశం కల్పించడం లేదని కూలీలు వాపోతున్నారు. కూలీల వేతనాలు పోస్టాఫీసుల ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సర్వేలో కోరారు. జిల్లాలో సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో గుర్తించిన సమస్యలపై ఆయా స్థాయిలో అధికారాలకు వివరించి పరిష్కరించేలా కృషిచేస్తామని సంఘ నాయకులు తెలిపారు. పరిష్కారం కాని సమస్యలపై రాష్ట్ర జిల్లాస్థాయిలో ఉద్యమం చేపడతామని నాయకులు స్పష్టంచేశారు.

# ప్రజాసంకల్ప యాత్రకు మద్దతుగా పెండెం దొరబాబు పాదయాత్ర



కొత్తపల్లి : మంగళవారం పిఠాపురం కోఆర్డినేటర్ పెండెం దొరబాబు జగనన్న చేపట్టిన ప్రజాసం కల్ప యాత్రకు రెండు వేల కిలోమీటర్లు సందర్భంగా జగనన్న పాదయాత్రకు మద్దతు తెలుపుతూ కోనరావుపేట నుండి కె ఎస్ సి జెడ్ మూలపేట పొన్నాడ గ్రామాల మీదుగ నాగుల పాల్ వరకు ఈరోజు పాదయాత్ర చేపట్టారు పాదయాత్రలో పెండెం దొరబాబు మాట్లాడుతూ 2014 ఎన్నికల్ల ప్రచారంలో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఎక్కడ ఏమి అమలు చేయలేదని ఎదవ చేశారు ప్రజలంతా జగన్ రాకకు ఎదురుచూస్తున్నారని చెప్పారు పాదయాత్రలో ఆటోలు బస్సులు ప్రయాణిస్తున్న ప్రయాణికుడు పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నానని చెప్పారు ప్రజలు కూడా వాళ్ళ మాటలు బట్టి జగన్ రాక కోసం ఎదురుచూస్తున్నారనీ, జగనన్న రాజ్యం వచ్చేవరకు పోరాడుతానని కొత్తపల్లి మండలంలో విశేష స్పందన వచ్చిందని అధిక సంఖ్యలో పాల్గొన్నారని చెప్పారు రాష్ట్రంలో ప్రజల కష్టాలు తీరాలంటే రాజన్నరాజ్యం రావాలని జగన్ సీఎం కావాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి కొత్తపల్లి మండల అధ్యక్షుడు అనాల సదరన్, కారే శీను, వైఎస్‌ఆర్సిపి మండల యువజన అధ్యక్షులు బుజ్జి తదితరులు పాల్గొన్నారు

# హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం




విశాఖపట్నం : హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్స రాలు గడిచినా మన ప్రజాసామ్య తీరు సరిగలేదని, ప్రస్తుత ప్రభుత్వం అమలుచేస్తున్న ఆర్థిక విధానాలు, మరియు నోట్ల రద్దు విషయం చాలా గందరగోళంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ప్రత్యేకహెూదా, రైల్వేజోన్, పోలవరం ప్రాజెక్టులు మొదలగునవి ఏవీ నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ఆంధ్ర ప్రదేశ్‌కు తీరని అన్యాయం చేస్తున్నారు.

పై సమస్యలు గమనించి వెంటనే తగిన న్యాయం చేయాలని కోరుతూ చౌదరి అప్పారావు ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో యూనియన్ ఆఫీసు నుండి బిర్లా జంక్షన్ వరకు ఆఫీసు బేరర్లు కమిటీ మెంబర్లు పాల్గొని వారివారి సంఘీభావాన్ని తెలియజేస్తు, నిరసన తెలియజేశారు.

# రాజన్న రాజ్యం కోసం ప్రజల ఎదురు చూపు

## వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉమాశంకరగణేష్



గొలుగొండ : ప్రజలంతా రాజన్న రాజ్యం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని నర్సీపట్నం నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకర గణేష్ అన్నారు. వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర 2వేల కిలో మీటర్ల పూర్తవుతున్న సందర్భంగా నర్సీపట్నం వైసిపి కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ చేపట్టిన సంఘీభావ పాదయాత్ర మంగళవారం మండలంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలతో నాగాపురం మొదలుకొని చోద్యం వరకు సాగింది. ఈ సందర్భంగా నర్సీపట్నం వైసిపి కోఆర్డినేటర్ ఉమాశంకరగణేష్, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త వరుడు కళ్యాణి మాట్లాడుతూ ప్రజలంతా జగన్న రాజ్యం కోసం ఎదురు చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపికి ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. జగన్ 2వేల కిలో మీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా తాను నాగాపురం నుండి చోద్యం వరకు పాద యాత్ర చేశామన్నారు. జగన్ పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసు కోవడానికి టీడీపీ ప్రభుత్వాల వైఫల్యాలు ప్రజలకు వివరిస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను, డ్వాక్రా మహిళలను సిఎం చంద్రబాబు దగా చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు రాయపురెడ్డి నాగేశ్వరరావు, నాయకులు సుర్ల గిరిబాబు, సిహెచ్.భాస్కర నాయుడు, లగుడు మురళీకృష్ణ, లెక్కల సత్యనారాయణ, పోలిరెడ్డి రాజుబాబు, మండల యూత్ నాయకులు చింతల బుల్లిప్రసాద్, మండల యూత్ మాజీ అధ్యక్షుడు పరవాడ కవి, రఘురామ్, ఇతర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భగవత్ భక్తి, గురుభక్తి కలిగి ఉండాలి

## శృంగేరీ శారదాపీఠ జగద్గురువులు విధుశేఖర భారతి సన్నిధానం



విశాఖపట్నం: గవత్ భక్తి, గురుభక్తిని ప్రతీ వ్యక్తి కలిగి ఉండాలని శృంగేరీ శారదాపీఠ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి సన్నిధానం అన్నారు. విజయ యాత్రలో భాగంగా సోమవారం రాత్రి స్వామీజీ ఎంవీపీ కాలనీ టిటిడి కళ్యాణ మండపానికి విచ్చేసారు.అక్కడ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణ చేశారు. రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు, రమాదేవి దంపతులు స్వామీజీకి స్వాగతం పలికి, గురు పాదుకాపూజ జరిపారు. నగర పోలీసు కమీషనర్ టి.యోగానంద్ స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు.

ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి మాట్లాడుతూ విశాఖ నగరంలో గతంలో సైతం శృగేరీ పీఠాధిపతులు విజయయాత్రలు జరిపారన్నారు. విశాఖ ప్రజలకు శ్రద్ధ, భక్తి అధికమన్నారు. గురువు పట్ల భక్తితో ఉండాలని అదే సకల శ్రేయస్సులను మనకు అందిస్తుందన్నారు. శ్రీకృష్టుడు, శ్రీరాముడు వంటి వారు సైతం గురువును ఆశ్రయించి మనకు మారనిరేశం చేశారన్నారు. భగవంతుని తత్వాన్ని తెలియజేసి, భగవంతుని చూపేవారే గురువన్నారు. గురువు మహత్యం, గొప్పదనం ఎవ్వరికీ రాదన్నారు. భగవంతుడు ఆగ్రహిస్తే గురువు రక్షిస్తారని, గురువుకు ఆగ్రహం వస్తే మనల్ని ఎవ్వరూ రక్షించలేరన్నారు. గురువు జ్ఞానియై తన జ్ఞానాన్ని శిశ్యులకు ఉపదేశం చేస్తారన్నారు. యోగ్యుడైన శిష్యునికి, యోగ్యమైన సమయంలో జ్ఞానాన్ని అందిస్తారన్నారు. శిశ్యుని హితాన్ని కోరేవారే గురువన్నారు. పరబ్రహ్మం ఎప్పుడూ మారదన్నారు. అనంతరం చంద్రమౌళీశ్వర అభిషేకం నిర్వహించారు. భక్తులకు ఆశ్వీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు వితరణ జరిపారు.

మంగళవారం ఉదయం టిటిడి కళ్యాణ మండపంలో జగద్గురువుల దర్శనం, పాదపూజ, భిక్షావందనములు, ఫలపుష్పవస్త్రసమర్పణలు, భక్తులకు మహా ప్రసాదం (అన్నదానం) జరిగాయి.

సాయంత్రం పోర్టు కళావాణి స్టేడియంలో భక్తబృందం, పురప్రముఖులచే 'జగద్గురు వందన మహాసభ', 'జగద్గురువుల అనుగ్రహ భాషణ' ఉంటుంది. రాత్రి ఎంవిపి కాలనీలోని టిటిడి కళ్యాణమండపంలో లోకకళ్యాణార్థం చంద్రమౌళీశ్వర అభిషేకం జగద్గురువులు నిర్వహిస్తారు.

16వ తేదీ ఉదయం 9.30 గంటలకు రఘు ఇంజనీరింగ్ కళాశాల్లో శృంగేరీ జగద్గురువులు ఆగమనాన్ని పురస్కరించుకుని 'నవచండీ యాగం' నిర్వహిస్తున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమం శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి సన్నిదానం సన్నిధిలో జరుగుతుంది ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు ఎంవిపి కాలనీ టిటిడి కళ్యాణ మండపంలో జగద్గురువుల దర్శనం, భిక్షావందనములు, తీర్థ ప్రసాదములు, శ్రీచరణులు భక్తులందరికీ ఆశీర్మంతాక్షతలను అనుగ్రహిస్తారు.

జగద్గురువుల పర్యటన ఏర్పాట్లను రఘు విద్యా సంస్థల చైర్మన్, ఆహ్వాన కమిటి అద్యక్షులు కలిదిండి రఘు రఘు విద్యా సంస్థల కార్యదర్శి శ్రీమతి కలిదిండి రమాదేవి నిర్వహిస్తున్నారు.



# భవిష్యత్తు బిజెపిదే

## టిడిపి వ్యూహాలను తిప్పికొట్టిన కన్నడిగులు

## భవిష్యత్ భారతావవనికి బిజెపియే శ్రీరామరక్ష

## నగరంలో మిన్నంటిన బిజెపి విజయోత్సవ సంబరాలు



విశాఖపట్నం : కర్ణాటక ఎన్నికల్లో బిజెపి పూర్తి మెజారిటీని సాధించి కర్ణాటక రాష్ట్రంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన సందర్భంగా విశాఖలో భాజపా శ్రేణులు గెలుపు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఉత్తరాంధ్ర పట్టభద్ర నియోజకవర్గ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్. ఏపీ భాజపా ప్రతిపక్ష నేత, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఈ విజయోత్సవాలకు హాజరయ్యారు. విజయానందంలో ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ఓ మహా శక్తిగా అవిర్భవిస్తున్నందకు ప్రతీ భారతీయుడూ గర్వించాలన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో భాజపాకు ప్రభావం ఉండదంటూ కొంతమంది పచ్చజెండా నాయకులు చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం నిజం కాదని ఈ ఫలితాలు నిజం చేశాయన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ భాజపా ఓటమి చెందాలని టిడిపీ శత విధాలా ప్రయత్నించిందని, బిజెపికి వ్యతిరేకంగా చంద్రబాబు పన్నిన వ్యూహాలు, కుట్రలు కన్నడ ప్రజలు తిప్పికొట్టారన్నారు. భవిష్యత్తు భారతావనికి బిజెపియే శ్రీరామరక్ష అని విష్ణుకుమార్ రాజు తెలియజేశారు.

అనంతరం మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమ కుమారి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల పాటు భాజపా పంచన ఉంటూ స్వప్రయోజనాల కోసం పాలించిన టిడిపి కర్ణాటక ఫలితాలు చూసి ఓర్వలేకపోతోందని అన్నారు. దేశంలో మోదీ ప్రభంజనం కొనసాగుతుందని, ఇదే స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్రంలో కూడా భాజపా ఉనికి చాటుతామన్నారు. కార్యక్రమానికి బిజెపి నగర ఉపాధ్యక్షులు దుర్గరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివి నారాయణరావు, పృధ్వీరాజ్, కాశీ రాజు, యస్ వి యస్ ప్రకాశరెడ్డి ,నరేంద్రప్రకాష్ మరియు రాష్ట్ర యువమోర్చ ఉపాధ్యక్షుల కె.ఎన్.పి. చక్రవర్తి, రాష్ట్ర యువమోర్చ కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, రవీంద్రరెడ్డి, కేశవకాంత్ ,దక్షిణ నియోజవర్గం కన్వీనర్ విజయానందరెడ్డి , నగర భాజపా అధ్యక్షురాలు జి. ప్రేమ్‌కుమారి, సుహాసిని ఆనంద్, 15వ వార్డు అధ్యక్షుడు కారం మహేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు, యువకులు , మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



భాజపా నగర మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమ్‌కుమారి ఆధ్వర్యంలో విజయఢంకా మోగిస్తున్న మహిళలు.

# పింఛనుకు ఆధార్ తప్పనిసరేం కాదు

## స్పష్టం చేసిన ప్రభుత్వం

దిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పింఛను తీసుకోవాలంటే ఆధార్ కార్డు తప్పనిసరేం కాదని ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. నేడు జరిగిన వాలెంటరీ ఏజెన్సీల స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడించారు.

ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఆధార్ అనేది టెక్నాలజీని ఉపయోగించుకునేందుకు అదనపు సదుపాయం. అయితే ఈ ఆధార్ వల్ల కొందరు రిటైర్డ్ ఉద్యోగులు పింఛను తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మా దృష్టికి వచ్చింది. వారి బ్యాంకు ఖాతాలతో ఆధార్ అనుసంధానం లేకపోవడంతో పింఛను తీసుకోలేకపోతున్నారని తెలిసింది. ప్రభుత్వ ఉద్యోగులు పింఛను తీసుకోడానికి ఆధార్ తప్పనిసరేం కాదు అని అన్నారు.

# కదంతొక్కిన కన్నబాబు

- రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం
- వైకాపా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- వైకాపా సమన్వయకర్త రమణమూర్తిరాజు (కన్నబాబు)







అచ్యుతాపురం : వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర 2000 కిలోమీటర్ల దాటిన నేపథ్యంలో సంఘీభావంగా వైకాపా యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) ఆధ్వర్యంలో మండలంలోని హరిపాలెం గ్రామం నుండి అచ్యుతాపురం వరకు వైకాపా శ్రేణులతో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో వున్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు వైకాపా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగిపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యమని ప్రజలు ప్రజాసంకల్ప పాదయాత్రకు తండోపతండాలుగా తరలివస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఉప్పలపాటి సుకుమార్‌వర్మ (తేజ), వైకాపా జిల్లా యువజన అధ్యక్షుడు లాలం రాంబాబు (రాము), వైకాపా నాయకులు చేకూరి శ్రీనువాసరాజు, వాసుపల్లి శ్రీనువాసరావు, ద్వారపురెడ్డి బాబ్జి, చేపల శ్రీరాములు, నర్మాల కుమార్, దేశంశెట్టి శంకరరావు, వడిశెల శ్రీనువాసరావు, గండిబోయిన వెంకట్, సూరాడ ధనరాజు, అధిక సంఖ్యలో వైకాపా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత జిల్లాకే న్యాయం చేయలేదు

చిత్తూరు: చిత్తూరులోని హైరోడ్డు విస్తరణలో భవనాలను కోల్పోయిన బాధితుల పక్షాన అండగా నిలుస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. ఆయన మంగళవారం బాధితులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పవన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలోని ప్రజలకు న్యాయం చేయలేదు కానీ మిగిలిన జిల్లా ప్రజలను ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. పేద ప్రజలకు న్యాయం చేయాలని.. డబ్బున్న వ్యక్తికి ఓ న్యాయం.. పేదోడికి ఓ న్యాయమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాలు నుంచి వచ్చే వారికి వేల ఎకరాలు ఇస్తున్నారని, సొంత జిల్లా వాసులకు న్యాయం చేయలేరా అని ప్రశ్నించారు. నంద్యాల, విజయనగరం, శ్రీకాళహస్తిలో ఇచ్చిన నష్ట పరిహారం చిత్తూరులో ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం ఆయన బాధితులతో కలసి



దుర్గానగర్ నుంచి గాంధీ రోడ్ వరకు పాదయాత్ర చేపట్టారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌ను చూసేందుకు పెద్ద ఎత్తున అభిమానులు, కార్యాకర్తలు తరలివ చ్చారు.

### శ్రీకాళహస్తిలో పూజలు

తిరుమలలో రెండు రోజులు బస చేసిన పవన్ కళ్యాణ్ మంగళవారం శ్రీకాళహస్తీశ్వరుడి దర్శించుకున్నారు. ఆలయం తరపున ఈవో భ్రమరాంబ ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని సర్వదర్శన క్యూలైన్‌లో వెళ్ళి జ్ఞాన ప్రసునాంబ సమేత శ్రీవాయులింగేశ్వరుడిని దర్శించుకున్నారు. దర్శనానం తరం ఆలయ అధికారులు పవన్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు. పవన్ రాకతో అభిమానులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని కాబోయే సీఎం అంటూ ఆలయ ప్రాంగణంలో నినాదాలు చేశారు. ఆలయ ముఖద్వారం మూసివేసేందుకు ప్రయత్నించటంపై సర్వత్రా విమర్శలకు దారితీసింది. అనంతరం పవన్ గుడిమల్లం పరుశురామశ్వేరస్వామి ఆలయం, వికృతమాలలోని శ్రీ సంతాన వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

# సాయికుమార్ ఓటమి

బెంగళూరు: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రముఖ టాలీవుడ్ నటుడు సాయికుమార్ ఓటమి పాలయ్యారు. బాగేపల్లి నియోజకవర్గంలో భాజపా తరఫున పోటీ చేసిన ఆయన కాంగ్రెస్‌పై భారీ తేడాతో ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ ఎన్ సుబ్బారెడ్డి 41వేల ఓట్లతో విజయం సాధించారు. బాగేపల్లిలో రెండో స్థానంలో సీపీఎం, మూడో స్థానంలో జేడీఎస్ ఉన్నాయి. నాలుగో స్థానంలో సాయి కుమార్ ఉన్నారు. కర్ణాటకలో భాజపాకు మంచి విజయం దక్కగా, సాయికుమార్‌కు మాత్రం భాజపా తరఫున పోటీ చేసినా పార్టీ ప్రభావమేమీ కనిపించలేదు.









Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

### ధర్మ పోరాట దీక్షపై

# మంత్రి గంటా సమీక్ష



విశాఖ సిటీః కేంద్ర ప్రభుత్వం యొక్క నమ్మక ద్రోహం, కుట్ర రాజకీయాలకు నిరసనగా ధర్మపోరాటం మే 22న ఆంధ్రా యూనివర్సిటి ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న దీక్షకు ఏర్పాట్లపై మంత్రి వర్యులు గంటా శ్రీనివాసురావు, టిడిపి జిల్లా అర్బన్ ప్రెసిడెంట్ వాసుపల్లి గణేష్, రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాస్, పీలా గోవిందసత్యనారాయణ, కె. లలితకుమారి, ఎమ్మెల్సీ నాయుడు, మాడుగుల ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామునాయుడు, పోలీసు కమీషనర్ యోగానంద్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. వచ్చినవారు ఇబ్బంది పడకుండి ఏర్పాట్ల కోసం చర్చించారు. ఏ ఎమ్మెల్యే ఏ పనిచేయ్యాలో నిర్ణయించారు. ఈ సమావేశం అనంతరం విలేఖరులతో మంత్రివర్యులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ, నిధుల కేటాయింపులో జాప్యం చేయ్యడం, కుట్ర రాజకీయాలకు పాల్పడం తప్పని అన్నారు.

# మోదీ ఓ కార్యకర్తలా పనిచేశారు


**- కన్నడ ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు శుభాకాంక్షలు -కాంగ్రెస్ చిల్లర రాజకీయాల్ని చిత్తుగా ఓడించారు**



న్యూఢిల్లీ: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీలో నయా జోష్ నింపాయి. దీంతో మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అభినందన సభను నిర్వహించింది. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటక ఫలితంపై ప్రధాని మోదీకి అమిత్‌షా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానిలా కాకుండా ఓ కార్యకర్తలా పనిచేశారంటూ మోదీపై షా ప్రశంసలు గుప్పించారు. వరుసగా విజయదుందుభి... ఒక విజయం తర్వాత ఒక విజయం బీజేపీ సొంతం చేసుకుంటోంది. 2014 నుంచి వరుసగా 15 విజయాలు సాధించాం. ఇప్పుడు ఈ కర్ణాటక విజయం చాలా ప్రియమైంది. కాంగ్రెస్ ముక్త్ భారత్‌లో పాలుపంచుకున్న ప్రజలకు, యెడ్యూరప్ప ఆధ్వర్యంలో పని చేసిన కార్యకర్తలకు శుభాకాంక్షలు. ప్రధాని సందేశాన్ని కార్యకర్తలు విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. మోదీ కూడా స్వయంగా పర్యటించి ప్రభావం చూపారు. అన్ని ఎన్నికల్లోనూ ఆయన ఓ ప్రధాని మాదిరి కాకుండా పార్టీ కార్యకర్తలా పని చేస్తున్నారు. ఆయనకు అభినందనలు అని షా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. మిమల్ని చిత్తుగా ఓడించారు... కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. మ్యాజిక్ ఫిగర్‌కు బీజేపీ కేవలం 7 స్థానాల దూరంలోనే నిలిచింది. వందకు పైగా సీట్లు(కాంగ్రెస్+జేడీఎస్) వచ్చాయంటూ గొప్పలు చెప్పు కుంటున్నారు. కానీ, మిమల్ని ప్రజలు చిత్తుగా ఓడించారన్న విషయం గుర్తించండి. మీ సీఎం(సిద్ధరామయ్య) ఓ స్థానంలో ఓటమిపాలై, మరో స్థానంలో చావుతప్పి గెలిచారు. ఈ ఓటమితో మీకు భయం పట్టుకుంది. స్వాతంత్ర్యం తర్వాత పూర్తి స్థాయి మెజార్టీ ఏర్పడ్డ ప్రభుత్వం.. మోదీ ప్రభుత్వమే. 2019లోనూ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావటం తథ్యం. 2022లో న్యూ ఇండియా కలను బీజేపీ సాకారం చేస్తుంది అని షా చెప్పుకొచ్చారు. వారికి ఇదో గుణపాఠం... ఈ సందర్భంగా దేశానికి ఓ సందేశం ఇవ్వదల్చుకున్నా. దేశవ్యతిరేక కూటములతో కాంగ్రెస్ జతకట్టింది. లింగాయత్‌లకు మైనార్టీ హోదా అంటూ నాటకాలాడింది. రాహుల్ గాంధీ అధ్యక్షుడయ్యాక ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని బీజేపీ రద్దు చేసిందంటూ ఓ అబద్ధపు ప్రచారం చేశారు. జాతులు, డబ్బు, బలప్రయోగాల ద్వారా గెలవాలని ప్రయత్నించారు. చివరకు నకిలీ ఓటర్ కార్డులు సృష్టించారు. కానీ, ఈవేపీ బీజేపీ గెలుపును అడ్డుకోలేకపోయాయి. ప్రజలు భారీగా ఓట్లేసి అభివృద్ధికి(బీజేపీ) పట్టం కట్టారు. ప్రజాస్వామ్యాన్ని నమ్మేవారికి ఇదో పాఠం. కుటిల యత్నాలు ఎన్ని చేసినా జనం పట్టించుకోరని గమనించండి అంటూ అమిత్ షా తన ప్రసంగం ముగించారు.

# నీరు - ప్రగతి సమీక్షపై సీఎం బాబు సమీక్ష -చిత్రావళి















# ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాడు

**- మూడు లక్షల కోట్ల రూపాయలు దోచేశాడు**
**- ఎన్నికల్లో ఇచ్చిన హామీను నెరవేర్చలేదు**
**- రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నాడు**
**- సంఘీభావ యాత్రలో విజయసాయిరెడ్డి**







విశాఖపట్నం : చంద్రబాబు నాయుడు ఓ దొంగ అని వైసీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాసంకల్ప యాత్రకు సంఘీభావంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన రెండవ విడత పాదయాత్ర మంగళవారం రెండో రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తుడన్నారన్నారు. ఈ నాలుగేళ్లలో చంద్రబాబు మూడు లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడాడని ఆరోపించారు. విదేశాలకు చంద్రబాబు అక్రమంగా తరలించిన మూడు లక్షల కోట్ల రూపాయలను తిరిగి రప్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యులు చేపట్టి, ప్రభుత్వ ఖజానాలో జమ చేయాల ని డిమాండ్ చేశారు. దొంగ ఎక్కడా దాక్కున్నా చట్ట ప్రకారం శిక్షించబడాలి అన్నారు. తప్పు చేయకపోతే ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, చంద్రబాబు, తన తనయుడు లోకేష్ అవినీతికి ప్పాడ్డారు కాబట్టే అందరికీ భయపడుతున్నారు. అవినీతికి పాల్పడి , బీజేపీకి సాగిలపడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు కేంద్రానికి భయపడుతున్నారు కాబట్టే తనపై కేంద్ర ప్రభుత్వం చర్యులు చేపట్టే అవకాశం ఉందని, ప్రజలంతా మద్ధతు తెలపాల ని పదేపదే బహిరంగ సభల్లో కోరుతున్నారన్నారు. నాలుగు సంవత్సరాల పాటు బీజేపీతో జతకట్టిన చంద్రబాబు, ఇప్పుడు ఎన్‌డీఏపై ప్రజల వ్యతిరేకంగా ఉండటంతో ఆ పార్టీతో తెగతెంపు చేసుకొన్నారన్నారు. పైగా వైసీపీ, బీజేపీతో జతకట్టిందని అసత్య ప్రచారం చేస్తూ ప్రజల ను మభ్య పెడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా టీడీపీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. స్వలాభం కోసం చంద్రబాబు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారన్నారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. తన వైఫల్యాల ను ఇతర పార్టీల పై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రైతు, డ్వాక్రా మహిళలు నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల వారిని చంద్రబాబు మోసం చేశారన్నారు. చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంఘీభావ యాత్రలో తమ సమస్యలు చెప్పుకుంటున్నారన్నారు. టీడీపీ మంత్రులు , శాసనసభ్యుల పై ప్రజలు చాలా కోపంగా ఉన్నారన్నారు. ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న విశాఖలో చాలా దారుణమైన పరిస్థితు నెకొనడానికి కారణం టీడీపీ నేతలేనని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఇప్పటివరకు 160 రోజులు పాటు సాగిన జగన్ ప్రజాసంకల్ప యాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తిచేసుకుందన్నారు. ఈ యాత్రలో ప్రజంతా జననేతకు తమ సమస్య వినిపిస్తున్నారన్నారు. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర విజయవంతంగా సాగుతోందని అన్నారు. ప్రజాసంకల్ప యాత్రకు మద్ధతుగా విశాఖలో విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సంఘీభావ యాత్ర కూడా దిగ్విజయంగా సాగుతోందన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలు తున్నాయన్నారు. జగన్ కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. మహిళల పై దాడులు పెరిగాయని, భూ కబ్జాలు అధికమయ్యాయని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగన చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు, దానికి మద్ధతు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సంఘీభావ యాత్రకు ప్రజ నుంచి విశేషమైన స్పందన లభిస్తోందన్నారు. పార్టీ నగర అధ్యక్షులు మళ్ళా విజయ్‌ప్రసాద్ మాట్లాడుతూ నగరంలోని నిర్వహించిన సంఘీభావ యాత్రలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త కోలా గురువు, సమన్వయకర్తు లు , నాయకులు రవిరెడ్డి, పక్కి దివాకర్, పోలిరెడ్డి, జాన్‌వెస్లీ, కొండా రాజీవ్‌గాంధీ, గరికిన గౌరి, ఫరూఖి, పీతల మూర్తి యాదవ్ , రామన్నపాత్రుడు, షరీఫ్, బర్గత్ ఆలీ, తదితరలు పాల్గొన్నారు.

**సంఘీభావ యాత్ర సాగిందిలా....**

రెండో రోజు సంఘీభావ యాత్ర మనోరమ థియేటర్ వద్ద గల మసీదు జంక్షన్ నుంచి ప్రారంభమైంది. అక్కడ నుంచి అల్లిపురం, డీఆర్‌ఎం కార్యాయం, పరదేశమ్మ ఆలయం, వెంకటరాజు నగర్, సుబ్బక్ష్మి కల్యాణ మండపం, రైల్వే న్యూకాలనీ మసీదు కూడలి, దొండపర్తి ఎరుకుమాంబ ఆలయం వరకు సాగింది. అక్కడ భోజన విరామం తరువాత ద్వారకానగర్ కళా ఆసుపత్రి రోడ్డు, రాజేంద్రనగర్, శ్రీనగర్, అశోక్‌నగర్, రామాటాకీస్ బజార్, ఆర్టీసీ కాంప్లెక్స్, జగదాంబ జంక్షన్ మీదుగా సాగి పూర్ణామార్కెట్‌లో ముగిసింది.